## దేవరకొండ చేనేత కార్మికుల సహకార సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక

దేవరకొండ నీలగిరి వార్త



దేవరకొండలోని చేనేత కార్మికుల సహకార సంఘం కార్యవర్గ ఎన్నికలు గురువారం ప్రశాంతంగా ముగిశాయి. ఎన్నికల అధికారి పర్యవేక్షణలో జరిగిన ఈ ఎన్నికలలో నూతన కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యుల వివరాలుఅధ్యక్షులు గా చెరిపల్లి బాలరాజుఉపాధ్యక్షులు చిలుకూరు స్వామి నందీశ్వర్కార్యదర్శి కృష్ణ గోవర్ధన్ కోశాధికారి వనం శ్రీనివాసులు డైరెక్టర్లుపులిపాటి నర్సింహ్మ చిట్టి పోలు శ్రీధర్ వగిడి మంద్రి శ్రీనివాసులు గుండ్రం విజయలక్ష్మిరాపోలు భారతమ్మఈ మేరకు ఎన్నికల అధికారి నామ భాస్కర్ అధికారికంగా జాబితాను ప్రకటించారు. నూతనంగా ఎన్నికైన సభ్యులకు సంఘ సభ్యులు మరియు స్థానిక నేతలు అభినందనలు తెలియజేశారు.

## జర్నలిస్టులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించాలి భీమదేవరపల్లి

నీలగిరి వార్త న్యూస్ జూలై

10) శుక్రవారం రోజున హనుమకొండ డిపో మేనేజర్ కు టిడబ్ల్యూజేఎఫ్ జర్నలిస్టులకు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణం కల్పించాలంటూ టి డబ్ల్యూ జేఎఫ్ రాష్ట్రవ్యాప్త పిలుపుమేరకు హనుమకొండ డిపో మేనేజర్ కు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐ ఎఫ్ డబ్ల్యూ జె జాతీయ కౌన్సిల్ సభ్యులు చుంచు ఐలయ్య మాట్లాడుతూ మండల జర్నలిస్టులకు జిల్లావ్యాప్తంగా ఉచితం ఇస్తూ ఇతర జిల్లాలకు ఉచితం లేకపోవడం ,జిల్లా జర్నలిస్టులకు రాష్ట్రవ్యాప్తంగా 1/3 అమలు చేస్తుంటే ఆర్థికంగా జర్నలిస్టులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా సేవలందిస్తున్న జర్నలిస్టులకు ,మహిళలకు ఉచిత ప్రయాణం ఇస్తున్న మాదిరిగానే రాష్ట్రవ్యాప్తంగా ఉచిత ప్రయాణం అమలు చేయాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉచిత ప్రయాణానికి అవకాశం కల్పిస్తూ ఇతర రాష్ట్రాలకు 1/3 చార్జీలతో అవకాశం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా !కన్వీనర్ సాతూరి చంద్రమౌళి, నాయకులు రాంపల్లి శ్రీనివాస్, బొలిశెట్టి అశోక్, బొల్లంపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## రఘునాథ్ వేరేబెల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పుస్తకాల పంపిణి.

నీలగిరి వార్త, మంచిర్యాల:

రఘునాథ్ వెరబెల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈరోజు మంచిర్యాల కార్పొరేషన్ గర్మిళ్ళ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు రఘునాథ్ వెరబెల్లి స్కూల్ కిట్లు బ్యాగ్ నోట్ బుక్స్ జామెట్రీ బాక్స్ అందించడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రోత్సాహం అందించి వారికి అన్ని విధాలుగా తాము అండగా ఉన్నామనే భరోసా కల్పించాలనే ఉద్దేశంలో ప్రతి ఏడాది ప్రతి పాఠశాలను సందర్శించి విద్యార్థులను కలిసి వారికి జీవిత లక్ష్యం సాధించడానికి అవసరమైన ప్రణాళిక లక్ష్యంగా పెట్టుకొని ఉన్నత విద్య అభ్యసించాలని విద్యార్థులకు తెలియని జేశారు.



## బద్దిపల్లిలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు

కొత్తపల్లి మండలం జూలై 10నీలగిరి వార్త

బద్దిపల్లి గ్రామానికి చెందిన సోమినేని అనిత (భర్త: వెంకటేష్)కు తెలంగాణ ప్రభుత్వం తరఫున సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన రూ. 35,000 చెక్కును కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో వారి నివాసంలో అందజేశారు. ఈ కార్యక్రమం బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో నిర్వహించగా, గ్రామ పంచాయతీ వార్డు సభ్యుడు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కోడూరి శ్రీనివాస్ గౌడ్, సింగిరాల వెంకటస్వామి, మునగాల శ్రీనివాస్, గర్రెపల్లి వెంకటేష్ (5వ వార్డు), గ్రామ శాఖ అధ్యక్షుడు బత్తిని గణేష్, సీనియర్ నాయకులు తాండ్ర రాజ్‌కుమార్, తాండ్ర తిరుపతి తదితరులు పాల్గొని లబ్ధిదారురాలికి చెక్కును అందజేశారు.



## నడిగూడెం నూతన ఎస్సై తేజస్వినిని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రెస్ క్లబ్ సభ్యులు

నడిగూడెం నీలగిరి వార్తా ప్రతినిధి :

నడిగూడెం పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన తేజస్వినిని నడిగూడెం ప్రెస్ క్లబ్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ సభ్యులు దున్న శ్రీనివాస్, లింగయ్య, ఉపేందర్, సైదులు పాల్గొని పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో పోలీసులు, మీడియా పరస్పర సహకారంతో పనిచేయాలని ఆకాంక్షించారు.




## నడిగూడెం నూతన SI తేజస్విని గారిని మర్యాదపూర్వకంగా కలిసిన వీ=హా నాయకులు

నడిగూడెం నీలగిరి వార్తా ప్రతినిధి :

SI ని కలిసిన వారిలో MRPS మండల అధ్యక్షులు మొలుగూరి సైదులు,MEF జాతీయ ప్రధాన కార్యదర్శి కత్తి వెంకటేశ్వర్లు,MEF జిల్లా నాయకులు ఈశ్వర్, నడిగూడెం గ్రామ సర్పంచ్ MRPS సీనియర్ నాయకులు దున్న శ్రీను ,MSF జిల్లా కన్వీనర్ పందింటి నవీన్ కుమార్, MRPS నడిగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు దున్న వంశి, వేణుగోపాలపురం గ్రామ శాఖ అధ్యక్షులు సంపతి లక్ష్మీనారాయణ, నమ్రుత్ తదితరులు పాల్గొన్నారు




# ప్రజాస్వామ్యానికి ప్రజలు ఎన్నుకున్న స్థానిక ప్రజాప్రతినిధులే బలం

### ఇందిరమ్మ కమిటీలను రద్దు చేయాలి

### బోయినిపల్లి మాజీ మండల కో-ఆప్షన్ సభ్యులు.మహ్మద్ ఆజ్జా

నీలగిరి వార్త

రెండో విడుత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత కోసం ఇందిరమ్మ ఇళ్ల కమిటీలను రద్దు చేయాలని కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గంలోని బోయినిపల్లి మండల బిఆర్ఎస్ నాయకులు,మాజీ మండల కో-ఆప్షన్ సభ్యులు, మహ్మద్ ఆజ్జా, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా మహమ్మద్ ఆజ్జా మాట్లాడుతూ ప్రజలు ఎన్నుకున్న సర్పంచ్‌లు,వార్డు సభ్యులు, స్థాయి సంఘాల చైర్మన్లతోనే గ్రామ సభలు పెట్టి ఎంపిక ప్రక్రియ చేపట్టాలని ఆయన అన్నారు. ప్రజల ఓట్లతో నేరుగా ఎన్నికైన సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ స్థాయి సంఘాల చైర్మన్లకు రాజ్యాంగంలోని 73వ, 74వ రాజ్యాంగ సవరణల ద్వారా స్థానిక స్వపరిపాలనకు ప్రత్యేక గుర్తింపు లభించిందని, గ్రామ స్థాయిలో ప్రజల అవసరాలు, పేద కుటుంబాల పరిస్థితులు, అర్హుల వివరాలు వీరికే ఎక్కువగా తెలుసు కాబట్టి, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయనున్న రెండో విడుత ఇందిరమ్మ ఇళ్ల పథకంలో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, ప్రజాస్వామ్యబద్ధంగా ఉండాలంటే, వారికే అవకాశం ఇవ్వాలని అన్నారు. ప్రజల చేత ఎన్నికైన ప్రజాప్రతినిధులను పక్కన పెట్టి వేరే కమిటీల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేయడం స్థానిక ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అయిన అభిప్రాయపడ్డారు. ఇటీవల కొన్ని ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ల కమిటీల పేరుతో అక్రమ వసూళ్లు, లంచాల ఆరోపణలు వెలుగులోకి వచ్చినట్లు వార్తలు ప్రచారంలోకి వచ్చాయి. కనుక అలాంటి ఆరోపణలు నిజమైతే, వాటిపై ప్రభుత్వం నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అదే సమయంలో, లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా ఉండేలా తగిన వ్యవస్థను ఏర్పాటు చేయాలని అయన ప్రభుత్వాన్ని కోరారు. ఇందిరమ్మ ఇళ్ల కమిటీలను రద్దు చేయాలని,లబ్ధిదారుల ఎంపిక బాధ్యతను ప్రజల చేత ఎన్నికైన సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, స్థాయి సంఘాల చైర్మన్ల సమక్షంలో నిర్వహించాలని,గ్రామసభలో అర్హుల జాబితాను బహిరంగంగా ప్రకటించి అభ్యంతరాలు స్వీకరించాలని అన్నారు. అర్హత ప్రమాణాలను పూర్తిగా ప్రజలకు అందుబాటులో ఉంచాలి. ఎంపిక ప్రక్రియలో అవినీతి, రాజకీయ వివక్ష, మధ్యవర్తిత్వానికి అవకాశం లేకుండా చర్యలు తీసుకోవాలని వెంటనే స్పందించి, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా పారదర్శక చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి అయిన విజ్ఞప్తి చేసారు. స్థానిక స్వపరిపాలన వ్యవస్థలను బలోపేతం చేయడం, ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధుల అధికారాలను గౌరవించడం, ద్వారా మాత్రమే గ్రామీణ



అభివృద్ధి మరియు సంక్షేమ పథకాల అమలుపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతుందని అన్నారు. ప్రజాస్వామ్యానికి బలం– ప్రజలు ఎన్నుకున్న స్థానిక ప్రజాప్రతినిధులకే గౌరవం అని అన్నారు.

## ఆదివాసి గ్రామాల్లో విద్యా వెలుగులు నింపుతున్న దానధర్మ ట్రస్ట్

### చైర్మన్ ఘంటా రాధా ఆధ్వర్యంలో ఉచిత విద్య, మధ్యాహ్నం భోజనంతో చిన్నారుల భవిష్యత్తుకు బలమైన పునాది

### వలస ఆదివాసి చిన్నారులకు విద్యాదానం గంటరాజ సేవలకు ప్రశంసలు...

నీలగిరి వార్త



అన్ని దానాల్లో విద్యాదానం మహోన్నతమైనది" అనే లక్ష్యంతో దానధర్మ ట్రస్ట్ చైర్మన్ ఘంటా రాధా ఆదివాసి గ్రామాల్లో విద్యా సేవలను విస్తరిస్తున్నారు. అశ్వాపురం మండలంలోని మావిళ్లవాయి––గుట్టబోరు ఆదివాసి గ్రామంలో ట్రస్ట్ ఆధ్వర్యంలో పాఠశాలను నిర్మించి ప్రారంభించారు. నిరక్షరాస్యత అధికంగా ఉన్న వలస ఆదివాసి గ్రామాల చిన్నారులకు నాణ్యమైన విద్య అందించాలనే సంకల్పంతో ఉపాధ్యాయులను నియమించి ఉచితంగా విద్యాబోధన చేస్తున్నారు. అలాగే విద్యార్థులకు ప్రతిరోజూ ఉచిత మధ్యాహ్న భోజనం అందిస్తూ వారి పోషకాహార అవసరాలను కూడా తీర్చుతున్నారు. మౌలిక సదుపాయాలు లేని గ్రామాల్లో పాఠశాల భవనాల నిర్మాణంతో పాటు విద్యార్థులకు పలకలు, పుస్తకాలు, నోట్‌బుక్స్, ఇతర విద్యా సామగ్రిని ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. చిన్నారుల నుంచి పెద్ద పిల్లల వరకు అందరికీ ఒకే చోట విద్యాబోధన అందేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. దాతల సహకారంతో దానధర్మ ట్రస్ట్ ఈ పాఠశాలలను నిర్వహిస్తూ, ఆదివాసి పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తోంది. ఈ సేవా కార్యక్రమాలను పలువురు ప్రముఖులు అభినందిస్తూ, ఘంటా రాధా చేస్తున్న సేవలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తా



యని కొనియాడారు. ఈ సందర్భంగా దానధర్మ ట్రస్ట్ చైర్మన్ ఘంటా రాధా మాట్లాడుతూ, "పేద ప్రజలకు, ముఖ్యంగా ఆదివాసి పిల్లలకు సేవ చేయడం దేవుడు నాకు ప్రసాదించిన వరంగా భావిస్తున్నాను. ఈ సేవా కార్యక్రమాలకు అండగా నిలిచిన దాతలకు, పెద్దలకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు" అని తెలిపారు.

## ఖాతాదారులకు ఆల్మైటీ జెనిసెసం సంస్థ మోసం డైరెక్టర్లు అరెస్ట్ చేసిన పోలీసులు

కాకినాడ,జూలై10నీలగిరి వార్త:

అధిక లాభాలు వస్తాయని ఆశ చూపి ఖాతాదారులను మోసం చేసిన కాకినాడకు చెందిన ఆల్మైటి జెనిసెస్ సంస్థ డైరెక్టర్లను పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసులో సంస్థ డైరెక్టర్లు మోజేష్, లలితాంబికను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. లక్ష పెట్టుబడి పెడితే నెలకు రూ. 15 వేల చొప్పున చెల్లిస్తామని మాయమాటలు చెప్పి సంస్థ భారీగా డిపాజిట్లు సేకరించింది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోనే సుమారు రూ. 48 కోట్ల మేర ప్రజల నుంచి వసూలు చేసినట్లు విచారణలో తేలింది. కొన్ని నెలలుగా పెట్టుబడిదారులకు చెల్లింపులు నిలిపివేయడంతో కాకినాడలోని ఆల్మైటి జెనిసెస్ కార్యాలయం వద్ద బాధితులు ఆందోళన చేపట్టారు. ఆరుగురు ఖాతాదారులు సర్పవరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఇందులో భాగంగా సంస్థ డైరెక్టర్లు మోజేష్, లలితాంబికను అదుపులోకి తీసుకున్నారు. అరెస్ట్ చేసిన సంస్థ డైరెక్టర్లను కోర్టులో హాజరుపర్చనున్నారు.

# దీప్తి శ్రీనగర్ సామాజిక స్థలానికి సీఎంసీ అనుమతులు..


వివాదంలో టౌన్ ప్లానింగ్ అధికారుల తీరు..

సామాజిక అవసరాల కోసం కేటాయించిన స్థలంలో నిర్మాణాలకు అనుమతులపై పౌర సమాజం అభ్యంతరాలు.. దీప్తిశ్రీ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు వై.సీతారామయ్య..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**



మియాపూర్ సర్కిల్ పరిధిలోని దీప్తి శ్రీనగర్ కాలనీలో సామాజిక అవసరాల కోసం కేటాయించిన 5,270 గజాల స్థలానికి సీఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు నిర్మాణ అనుమతులు మంజూరు చేయడం వివాదానికి దారితీసింది. కాలనీవాసులు ఈ అనుమతులపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ, నిబంధనలను విస్మరించి అధికారులు వ్యవహరించారని ఆరోపిస్తున్నారు. హుడా ఆమోదించిన లేఔట్ ప్రకారం సర్వే నంబర్లు 119, 120, 125, 128, 137, 138/2, 139, 140, 150లోని 5,270 గజాల భూమిని పాఠశాలతో పాటు ఇతర సామాజిక అవసరాల కోసం కేటాయించినట్లు పేర్కొంటున్నారు. అనంతరం రెవెన్యూ శాఖ నిర్వహించిన సర్వేలో కూడా ఈ భూమి సామాజిక అవసరాల స్థలంగానే నమోదైందని కాలనీవాసులు చెబుతున్నారు. అయితే ఈ స్థలాన్ని వివిధ దశల్లో ప్రైవేటు సంస్థల పేర్లకు బదిలీ చేసి, తర్వాత ఇతరులకు విక్రయించారని ఆరోపణలు ఉన్నాయి. ప్రస్తుతం ఆ స్థలంలో నిర్మాణాలకు సీఎంసీ అనుమతులు జారీ చేయడం పలు అనుమానాలకు తావిస్తోందని స్థానికులు అంటున్నారు. ఈ వ్యవహారంపై దీప్తి శ్రీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ స్పందన రాలేదని ఆరోపించింది. వివాదాస్పద స్థలానికి అనుమతులు ఇవ్వడం వల్ల ప్రజా ప్రయోజనాలు దెబ్బతింటాయని, సామాజిక అవసరాలకు ఉద్దేశించిన భూమిని పరిరక్షించాలని డిమాండ్ చేసింది. దీప్తి శ్రీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు వై. సీతారామయ్య మాట్లాడుతూ, కోట్ల రూపాయల విలువైన ఈ స్థలాన్ని కాపాడాలని పలుమార్లు ఫిర్యాదులు చేసినా అధికారులు చర్యలు తీసుకోలేదన్నారు. అనుమతుల మంజూరులో జరిగిన అక్రమాలపై విజిలెన్స్ విచారణ జరిపించి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అలాగే కాలనీ అవసరాలకు కేటాయించిన భూమిని పరిరక్షించేందుకు న్యాయపరమైన పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు.



# ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ వేడుకలో పాల్గొన్న భీమ్ భరత్





ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం

నవాబుపేట్ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు. సామ వెంకట్ రెడ్డి

ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లుతో వారి కళ నెరవేరుతుంది.

నవాబుపేట్ మండల కాంగ్రెస్ పార్టీ సర్పంచుల అధ్యక్షులు. కొండల్ యాదవ్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం**

నవాబ్ పెట్ మండలం అర్కతల గ్రామంలో సింగపురం.మంజుల వెంకట్ రెడ్డి నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం చేసిన చేవెళ్ల నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ పాల్గొని ప్రారంభించారులి ఈ కార్యక్రమానికి స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి హాజరైన భీమ్ భరత్ గృహ యజమానులకు శు భాకాంక్షలు తెలియజేశారు. ప్రజలకు మెరుగైన గృహ వసతి కల్పించడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు తమ సొంతింటి కలను సాకారం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కు ,అలాగే భీమ్ భరత్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు వీరితో పాటుగా పాల్గొన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి మేడిపల్లి వెంకటయ్య , బి బ్లాక్ అధ్యక్షులు పోలీస్ మధుసూదన్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గణపురం ప్రసాద్ తిమ్మారెడ్డి పల్లి సర్పంచ్ ప్రభాకర్ ,యావాపూర్ సర్పంచ్ లక్ష్మణ్ , పులుమామిడి సర్పంచ్ దాన నర్సింలు , సర్పంచ్ దశరథ్ ,కుమ్మరిగూడ సర్పంచ్ శ్రీనివాస్, ఉప సర్పంచ్ గోపాలకృష్ణ, రెడ్డి, మాజీ ఉప.సంగారెడ్డి, అశోక్, శివ, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

# భూమి పూజతో ప్రారంభమైన ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం.

విద్యార్థులకు సురక్షిత వాతావరణం కల్పించడమే లక్ష్యం..!!

సర్పంచ్ కౌకుంట్ల అరుణ బంధయ్య గౌడ్.

రూ.6 లక్షల ఎంఎన్ఆర్ఈజీఎస్ నిధులతో అక్నాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రహరీ గోడ ప్రారంభ.

**నీలగిరి వార్తా వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం**





వికారాబాద్ జిల్లా నవాబుపేట్ మండలంలోని అక్నాపూర్ గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంఎన్ఆర్ఈజీఎస్) ద్వారా రూ. 6 లక్షల వ్యయంతో నిర్మించనున్న ప్రహరీ గోడ పనులకు గ్రామ సర్పంచ్ కౌకుంట్ల అరుణ బంధయ్య గౌడ్ గ్రామ పాలకవర్గ సభ్యులతో కలిసి శుక్రవారం భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు.

ఈ సందర్భంగా సర్పంచ్ కౌకుంట్ల అరుణ బంధయ్య గౌడ్ మాట్లాడుతూ,ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి గ్రామాభివృద్ధిలో కీలక భాగమని పేర్కొన్నారు. విద్యార్థులకు సురక్షితమైన విద్యా వాతావరణం కల్పించేందుకు, పాఠశాల ఆస్తులను పరిరక్షించేందుకు ప్రహరీ గోడ నిర్మాణం ఎంతో అవసరమని అన్నారు. గ్రామ ప్రజల సహకారంతో ప్రభుత్వం అందిస్తున్న నిధులను పారదర్శకంగా వినియోగిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నామని తెలిపారు.

ప్రహరీ గోడ నిర్మాణంతో పాఠశాల ఆవరణలోకి అనవసరంగా పశువులు, ఇతర వ్యక్తులు ప్రవేశించకుండా నిరోధించడంతో పాటు విద్యార్థులు భద్రంగా విద్యాభ్యాసం కొనసాగించే అవకాశం ఏర్పడుతుందని పేర్కొన్నారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా, క్రమబద్ధంగా ఉండేందుకు ఈ నిర్మాణం ఉపయోగపడుతుందని తెలిపారు.

గ్రామంలో విద్య, పారిశుద్ధ్యం, తాగునీరు,అంతర్గత రహదారులు, డ్రైనేజీ, పచ్చదనం వంటి అభివృద్ధి కార్యక్రమాలకు గ్రామపంచాయతీ ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, భవిష్యత్తులో కూడా ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన కోసం నిరంతరం కృషి చేస్తామని సర్పంచ్ తెలిపారు. గ్రామ ప్రజలు కూడా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సహకరించాలని, ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించి నాణ్యమైన విద్యను అందించేందుకు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ సంజీవులు,పంచాయతీ కార్యదర్శి చంద్రకళ,మాజీ వైస్ ఎంపీపి బంధయ్య గౌడ్,వార్డు సభ్యులు రాంచంద్రయ్య శేఖర్,లక్ష్మీ, మోహిన్,పాలకవర్గ సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, మహిళలు,యువకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.


# అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

ఆర్క తల గ్రామ సర్పంచ్ మాజీ సర్పంచ్ వడ్డే రాములు. మాజీ ఎంపీటీసీ తలారి యాదయ్య

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట మండలం**

నవాబుపేట మండల పరిధిలోని అర్కతల గ్రామానికి చెందిన సింగాపురం మంజుల--వెంకట్‌రెడ్డి దంపతులు నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటిని కార్యక్రమంలో పాల్గొని శు భాకాంక్షలు తెలిపారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల సొంతింటి కలను సాకారం చేసే దిశగా ఇందిరమ్మ గృహాల పథకాన్ని అమలు చేస్తోందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు





# "సర్' ప్రోగ్రాం డిజిటలైజేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలి.

ఈ. సీ. డిప్యూటీ కమిషనర్ పవన్ కుమార్ శర్మ.

**నీలగిరి వార్త**






ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న డిజిటలైజ్ ప్రక్రియ వేగవంతం చేయాలని భారత ఎన్నికల సంఘం డిప్యూటీ ఎన్నికల కమిషనర్ పవన్ కుమార్ శర్మ తెలిపారు. శుక్రవారం న్యూ ఢిల్లీ నుండి కార్యదర్శి నవీన్ కుమార్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి, అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, కలెక్టర్లతో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం పురోగతిపై సమీక్ష నిర్వహి ంచారు. ఈ సందర్భంగా భారత ఎన్ని కల సంఘం డిప్యూటీ ఎన్నికల కమి షనర్ మాట్లాడుతూ ఎన్నికల జాబితాలో పారదర్శకత ప్రజాస్వామ్య బలోపేతానికి కీలకమని అన్నారు. ప్రతి ఎన్నికకు ముందు ఎన్నికల జాబితాను నవీకరించవలసిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందని తెలిపారు. 18 సంవత్సరాల వయసు నుండి అర్హత కలిగిన ప్రతి భారత పౌరుడు, ఆయా నియోజకవర్గాలలో సాధారణ నివాసితులు అర్హులైన వారు ఓటరుగా నమోదు కావోచ్చని తెలిపారు. ఇంటింటి సర్వేలు, బూత్ స్థాయి అధికారుల పని తీరు, ఓటరు జాబితాలో పేర్ల నమోదు, తొలగింపు, సవరణ ప్రక్రియలను ఖచ్చితత్వంతో నిర్వహించాలని ఆదేశించారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా మిగిలిన ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేసి ఈ నెల 24 తేదీ నాటికి డిజిటైజేషన్ ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు తీసు కోవాలని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞా నాన్ని సమర్థవంతంగా వినియోగిస్తూ నిర్ణీత కాల వ్యవధిలో ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని, దేశ వ్యాప్తంగా గతంలో కూడా జాబితాలోకి చేరకుండా జిల్లా ఎన్నికల అధికారులు కఠిన చర్యలు చేపట్టాలని తెలిపారు. ఎన్యూమరేషన్ ఫారమ్ అంద జేసిన ఓటర్లందరినీ ముసాయిదా జాబితాలో చేర్చడం జరుగుతుందని, విచారణ లేకుండా ఏ ఓటరు పేరును జాబితా నుండి తొలగించకూడదని తెలిపారు. దరఖాస్తుదారులకు తగిన విచారణ ద్వారా వారి అర్హతను ధృవీకరించిన అనంతరం తుది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. తుది జాబితా ప్రచురణ తర్వాత ఎవరైనా అసంతృప్తిగా ఉంటే జిల్లా మేజిస్ట్రేట్‌కు అప్పీల్ చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ సవరణ ప్రక్రియలో భాగంగా పోలింగ్ కేంద్రాల క్రమబ ద్ధీకరణ చేపట్టడం జరుగుతుందని, ఏ పోలింగ్ కేంద్రంలోనూ 1200 కంటే ఎక్కువ మంది ఓటర్లు ఉండకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియ రాష్ట్ర వ్యాప్తంగా 99.6 శాతం, డిజిటైజేషన్ ప్రక్రియ 21.94 శాతం పూర్తి అయ్యాయని, మిగిలిన ఫారాలు త్వరిత గతిన పంపిణీ పూర్తి చేసి డిజిటైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని ఎలాంటి పొరపాట్లు లేకుండా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మ్యాపింగ్ చేసిన డాటా ఆధారంగా ఎన్యుమరేషన్ ఫారాలను సరిచూసుకొని డిజిటైజేషన్ ప్రక్రియను వేగవంతం చేస్తామని తెలిపారు. నియోజకవర్గంలో 99.52 శాతం ఎన్యూ జరిగినట్లు తెలిపారు. ఈ నెల 24వ తేదీ ప్రక్రియ పూర్తి చేసేందుకు సహాయకులను నియమిస్తామని తెలి పారు. అలాగే మండల ప్రత్యేక అధికా రులు తహసీల్దార్లు పర్యవేక్షణ చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ వీడియో సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డిఆర్వో వసంత కుమారి, ఆర్డిఓ హరికృష్ణ, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు విజయలక్ష్మి, అబ్బాస్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# షాపూర్ నగర్ మెయిన్ రోడ్డు పైనే మురుగు నీరు

## పట్టించుకొనే వారే లేరా.

## మురుగు నీటి కంపుకు ప్రజల ఇక్కట్లు.

**నీలగిరి వార్త కుత్బుల్లాపూర్ ప్రతినిధి టి రమేష్**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోనిషాపూర్ నగర్ ప్రధాన రహదారి పై మురుగు నీరు వరదలా ప్రవహిస్తున్నా సంభంధిత అధికారులు చూసి చుడనట్లు వ్యవహరించిన తీరు అందరిని ఆశ్చర్యపరుస్తుంది. ప్రధాన రహదారిపై డ్రైనేజి లో సమస్యలు వస్తే నే రోజుల తరబడి పరిష్కారానికి నోచుకోవడం లేదు. మరి కాలనీలలో సమస్యలు పరిస్థితి ఇక మరి దారుణం గా ఉంటుందని ప్రజలు విమర్శిస్తున్నారు.నిత్యం వందల సంఖ్యలో వివిధ పరిశ్రమలలో పనిచేసే ఉద్యోగులు ఇక్కడే నుండే బస్సుల లో ప్రయాణిస్తూ ఉంటారు. ఈ మురికి నీటి వాసన వల్ల ముక్కులు మూసుకొని బస్సుల కోసం ఎదురు చూడవలసిన వస్తుందని పలు కంపెనీలకు చెందిన ఉద్యోగులు ఆరోపిస్తున్నారు.నిద్రావ్యస్తలో ఉన్న సంభంధిత అధికారులు వెంటనే మేల్కొని నాదీప్రవాహనం ను తలపిస్తున్న మురుగు నీటి సమస్యను వెంటనే పరిష్కారం చూపాలని ప్రజలు కోరుకుంటున్నారు.





# భవన్‌లో రేపు ఫారాల స్వీకరణ

**మల్కాజ్గిరి నీలగిరి వార్త**

ఓటర్ల ప్రత్యేక ముమ్మర సవరణ ) కార్యక్రమంలో భాగంగా రేపు మల్కాజ్గిరిలోని అంబేద్కర్ భవన్‌లో = దరఖాస్తు ఫారాల స్వీకరణ, నింపే కార్యక్రమం నిర్వహించనున్నట్లు అంబేద్కర్ భవన్ సభ్యులు తెలిపారు. మల్కాజ్గిరి పరిసర ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఓటరు వివరాలను సరిచేసుకోవడంతో పాటు కొత్త నమోదులు, మార్పులు, చేర్పులకు సంబంధించిన దరఖాస్తులను సమర్పించాలని కోరారు. దరఖాస్తులను ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ విధానంలో పూర్తి చేసుకునే అవకాశం ఉందని, అవసరమైన పత్రాలతో హాజరై సేవలను పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు పగిడిపల్లి శ్రీనివాస్, గంగాధరి కృష్ణ, ఎలిమిలి జ్ఞానేశ్వర్, తుపాకుల జనార్దన్, జంగిలి శివకుమార్, మద్దెల సుధాకర్ తదితరులు పాల్గొని ప్రజలను పెద్ద సంఖ్యలో హాజరై = సేవలను వినియోగించుకోవాలని కోరారు.



# రాజ్యాధికార సమరబేరి సభ విజయంపట్ల ప్రజలకు కృతజ్ఞతలు..

**మియాపూర్ నీలగిరి వార్త :**

బీసీల ఐక్యత కోసం కృషి చేస్తూ రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా ఏర్పడిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఇటీవల భువనగిలో నిర్వహించిన రాజ్యాధికార సమరబేరి సభ జయప్రదం ఆయన నేపథ్యంలో అందుకు రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బి. రమేష్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం. నర్సింగ్ ముదిరాజ్, మహిళ ప్రెసిడెంట్ బి. విజయలక్ష్మీ ల ఆధ్వర్యంలో శుక్రవారం నాడు మియాపూర్ ఆల్విన్ కాలనిలో ఏర్పాటు చేసిన సమావేశం లో ప్రజలకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ పార్టీ అధినేత ఇచ్చిన సూచనల మేరకు సభ్యత్వ నమోదు, ప్రజా సమస్యలపై దృష్టి కేంద్రీకరిస్తామన్నారు. తీన్ మల్లన్న తీసుకున్న నిర్ణయం మేరకు పనిచేస్తామని, సభ జయప్రదం చేయడానికి కృషి చేసిన ప్రజలకు నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ వాసుకి, సోషల్ మీడియా కన్వీనర్ ప్రశాంత్ నేత, గౌరవ అధ్యక్షుడు యాప్రాల్ రాజు, జిల్లా కార్యదర్శి పద్మ, కొండాపూర్ డివిజన్ అధ్యక్షుడు జహంగీర్, ఆటో యూనియన్ అధ్యక్షుడు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.




# వి.బి.జి. రాంజీ బిల్లును రద్దు చేయాలి

## గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యథావిధిగా కొనసాగించాలి.

## సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కన్వీనర్ కీలుకాని లక్ష్మణ్

**నీలగిరి వార్త కుత్బుల్లాపూర్ ప్రతినిధి టి రమేష్ :**

సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో వి.బి.జి. రాంజీ బిల్లును రద్దు చేయాలనీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యథావిధిగా కొనసాగించాలనీ. షాపూర్ నగర్ రైతు బజార్ నుండి ఉషోదయ టవర్స్ వరకు ర్యాలీనిర్వహించడం జరిగింది.వి. బి. జి రాంజీ బిల్లును రద్దు చేయాలని. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధరించాలని సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘాల దేశవ్యాప్త నిరసనలో భాగంగా సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో షాపూర్ నగర్ రైతు బజార్ నుండి ఉషోదయ టవర్స్ వరకు నిరసన ర్యాలీ చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కన్వీనర్ కీలుకాని లక్ష్మణ్. జిల్లా కమిటీ సభ్యులు పసుల అంజయ్య పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గ్రామీణ పేదల జీవనోపాధికి ఆధారమైన ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరిచే చర్యలను వెంటనే విరమించుకోవాలని, గ్రామీణ ప్రజల ప్రయోజనాలకు విరుద్ధంగా ఉన్న వి.బి.జి. రాంజీ బిల్లును తక్షణమే రద్దు చేయాలని . గ్రామీణ ప్రాంతాల్లో కోట్లాది మంది నిరుపేద కుటుంబాలకు ఉపాధి, ఆదాయ భరోసా కల్పిస్తున్న ఉపాధి హామీ చట్టాన్ని అమలు పరచడంలో కేంద్రలో అధికారంలో ఉన్న బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. పని దినాలను తగ్గించడం, నిధుల విడుదలలో జాప్యం, కూలీలకు వేతనాలు ఆలస్యంగా చెల్లించడం వంటి చర్యల వల్ల గ్రామీణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.

అదే సమయంలో వి.బి.జి. రాంజీ బిల్లు అమల్లోకి వస్తే గ్రామీణ ఉపాధి వ్యవస్థ మరింత దెబ్బతినే ప్రమాదం ఉందని, పేదలు, వ్యవసాయ కార్మికులు, చిన్న రైతుల జీవనోపాధిపై ప్రతికూల ప్రభావం పడుతుందని తెలిపారు. ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా ఇలాంటి కార్మిక ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ వెంటనే రద్దు చేయాలని వ్యవసాయ కార్మికుల ఉపాధిని దెబ్బతీసే

వి.బి.జి రాంజీ. బిల్లును వెనక్కి తీసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు కుత్బుల్లాపూర్ మండల నాయకులు. కే శీను కనకయ్య. కరుణాకర్ వీరేష్. యాదవరెడ్డి ఆంజనేయులు తిమ్మప్ప. మల్లారెడ్డి. తదితరులు పాల్గొన్నారు







# ఏ జి న్యూస్ ఛానల్ ప్రారంభోత్సవ కార్యక్రమం.

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు లయన్ డి.ఎస్.ఆర్.కె ప్రసాద్ మరియు ప్రసాద్ వారి సతీమణి శ్రీమతి దోనేపూడి రమాదేవి ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి ఏమ్ ఎల్ ఏ , పిఏసి చైర్మన్ అరెకపూడి గాంధీ, మియాపూర్ తాజా మాజీ కార్పొరేటర్ శ్రీకాంత్ ల చేతుల మీదగా ఏ జి న్యూస్ ఛానల్ ప్రారంభోత్సవం కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో అతిథులుగా ప్రసాద్స్ ఫౌండేషన్ డైరెక్టర్ లీలా ప్రసాద్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ , మియాపూర్ డివిజన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ టీమ్ సభ్యులు భాష, రవి, సురేందర్, రాంబాబు, మూర్తి, శేఖర్ నాయుడు, వెంకట్రావు, శ్రీను చౌదరి, ఎం ఆర్ కె చౌదరి, దోప్పలపూడి వినోద్ చౌదరి , శ్రీకాంత్, పెద్దబాబు, సుదులగుంట్ల ప్రసాద్, రాజేష్, వెంకట వరుణ్ కుమార్, తులసి, పవన్, బాలు, చిన్న, బొజ్జ రవికుమార్, సతీష్, సింహాచలం, కమలాకర్ రెడ్డి, పవన్ రెడ్డి, నరేష్ (నాని), పవన్, అభిజిత్, రాము లు పాల్గొనడం జరిగినది.ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ ఏ జి న్యూస్ ఛానల్ ప్రారంభించడం చాలా ఆనందంగా ఉంది, మన శేరిలింగంపల్లి లో ఉన్న సమస్యలు మా దృష్టికి తీసుకువచ్చి దాని తాలూకా సమస్యల పరిష్కారాన్ని ప్రజలకు చేరువే చేసేలా ఉండాలని ఏ జి న్యూస్ ఛానల్ యాజమాన్యానికి తెలియజేయడం జరిగినది. అలాగే ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.





# అభివృద్ధి పనులపై మంత్రి శ్రీధర్ బాబు గారిని కలిసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**నీలగిరి వార్త కుత్బుల్లాపూర్ ప్రతినిధి టి రమేష్ :**

కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ జిల్లా ఇన్‌చార్జి మంత్రివర్యులు శ్రీధర్ బాబు ని వారి నివాసంలో కలిసి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని గాజులరామారం మరియు కొంపల్లి సర్కిళ్లలో రూ.13 కోట్ల వ్యయంతో చేపట్టాల్సిన అంతర్గత సిసి రోడ్లు,డ్రైనేజీ వ్యవస్థ,కమ్యూనిటీ హాల్లో నిర్మాణం,ఇతర మౌలిక సదుపాయాల కల్పన సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన సమగ్ర నివేదికను మంత్రి కి అందజేశారుఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు నివేదికను పరిశీలించి సానుకూలంగా స్పందించారు. అలాగే, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన వివరాలను స్థానిక సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజన కి పంపిస్తూ, వీలైనంత త్వరగా ప్రతిపాదిత పనులను మంజూరు చేసి ప్రారంభించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్ గారితో పాటు తదితరులు పాల్గొన్నారు..



# ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక

**తాండూరు, జూన్ 10 :**

బషీరాబాద్ మండలం నంద్యానాయక్ తండాకు చెందిన బీఆర్ఎస్ పార్టీ ఉపసర్పంచ్ గోపాల్, వార్డ్ మెంబర్ రవి చౌహాన్, సేని బాయ్, సోని బాయ్, లక్ష్మీ బాయ్, పద్మ బాయ్, గ్రామస్థులు రెడ్యా నాయక్, రాములు, నారాయణ, తులసీరాం, జయ్‌రాం, శంకర్‌తో పాటు పలువురు నాయకులు మరియు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి చేరారు. తాండూర్ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై, ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ చేరిక కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజవర్ధన్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చందర్ నాయక్‌తో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# తాండూర్ బైపాస్ రోడ్డు భూ నిర్వాసితులకు నిధులు విడుదల

## - ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కృషితో

**తాండూరు, జూన్ 10 :**



తాండూర్ బైపాస్ రోడ్డు భూ నిర్వాసితులకు నిధులు విడుదల అయ్యాయి. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కృషితో నిధులు విడుదల కావడంతో భూ నిర్వాసితులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. దాదాపు 13 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న తాండూర్ బైపాస్ రోడ్డు భూ నిర్వాసితులకు ఊరట లభించింది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు శ్రీధర్ బాబు సహకరంతో తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ప్రత్యేక కృషి ఫలితంగా భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లింపుల ప్రక్రియలో మరో ముందడుగు పడింది.శుక్రవారం జిల్లా కలెక్టర్ ఖాతాలో రూ.25,13,01,000 (రూ.25.13 కోట్లు) జమ అయ్యాయి.గతంలో నిర్ణయించిన మొత్తంతో పోలిస్తే భూ నిర్వాసితులకు ప్రభుత్వం.పెరిగిన నష్టపరిహారం అందించనుంది. భూ నిర్వాసితుల వ్యక్తిగత బ్యాంకు ఖాతాల్లో సాధ్యమైనంత త్వరగా నష్టపరిహారం జమ చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.దాదాపు 140 మంది భూ నిర్వాసితులు ఎమ్మెల్యే కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.దీనితో బైపాస్ రోడ్ పనులకు అడ్డంకులు తొలగనున్నాయి.

# వనస్థలిపురంలో ఘనంగా కాంచీపురం సి బి ఆర్ సిల్క్ ప్రారంభోత్సవం

**ఎల్బీనగర్ నీలగిరి వార్త జులై, 10 :**



వనస్థలిపురం డి మార్ట్ ఎదురుగా కాంచీపురం సిబిఆర్ వస్త్రాలయంను సి భాస్కర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. మేనేజర్ రాము, తదితరులు పాల్గొన్నారు. నిర్వాహకులు సి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ప్రారంభోత్సవం సందర్భంగా ప్రత్యేక ఆఫర్లు మూడు ఫ్యాన్సీ చీరలు 1000, రూపాయలకే వినియోగదారులకు అందిస్తున్నాము, వెయ్యి రూపాయల షాపింగ్ పై ఒక లేడీస్ హ్యాండ్ బ్యాగ్ ఉచితంగా, అందిస్తున్నాము బ్రైడల్ చీరలపై 50% ఆఫర్ అందిస్తున్న మా షాపింగ్ మాల్, ఐదు సెంటీమీటర్ల టిష్యూ పట్టు చీరలు కేవలం 5000 రూపాయలకి అందుబాటులో నెలకొల్పాము సాఫ్ట్ చీరలు 1500 కి మరొక చీర ఉచితం 15 వేల కొనుగోలుపై ఐదు గ్రాముల సిల్వర్ కాయిన్ ఉచితంగా అందిస్తున్న మా వస్త్రాలయం అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ రాము, పరిసర ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని భారీ కొనుగోలు చేశారు, సరసమైన ధరలకు ఇక్కడ లభిస్తున్నాయని కస్టమర్లు తెలియజేశారు .ఈ సదవకాశాన్ని కస్టమర్స్ వినియోగించుకోగలరని తెలియజేస్తున్నాము.

# ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయం: ఎమ్మెల్యే ముప్పిడి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో నియోజకవర్గంలోని పలు గ్రామాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు దృష్టికి తీసుకువెళ్లారు. హెల్త్ పెన్షన్లు, పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ సమస్యలు, సీసీ రోడ్ల నిర్మాణం, అర్హులకు రేషన్ కార్డుల మంజూరు మరియు వ్యక్తిగత కుటుంబ సమస్యల పరిష్కారం కోరుతూ మొత్తం 23 వినతిపత్రాలను ప్రజలు ఎమ్మెల్యేకు అందజేశారు. ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించిన ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, సమస్యల పరిష్కారం కోసం సంబంధిత అధికారులతో మాట్లాడి, బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల సమస్యలను పరిష్కరించడమే తన ప్రథమ కర్తవ్యమని, దీని కోసం నిరంతరం కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జి టీవీ రామారావు, మాజీ మున్సిపల్ చైర్మన్ సూరపనేని చిన్ని, కాపవరం సొసైటీ అధ్యక్షులు సుంకర సత్తిబాబు, ఏఎంసి డైరెక్టర్ జొన్న బాలకృష్ణ, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నాళం శ్రీనివాస్ కూటమి నాయకులు పాల్గొన్నారు.



# కొవ్వూరు కోర్టు ఆవరణలో ఘనంగా వనమహోత్సవం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మరియు జిల్లా కోర్టుల ఆదేశాల మేరకు కొవ్వూరు కోర్టు ఆవరణలో శుక్రవారం వనమహోత్సవ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల న్యాయసేవా సంస్థ చైర్‌పర్సన్ మరియు 9వ అదనపు జిల్లా జడ్జి ఎం. అనురాధ ముఖ్య అతిథిగా హాజరై, మొక్కలు నాటడం ద్వారా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎం. అనురాధ మాట్లాడుతూ, పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో ప్రతి ఒక్కరి బాధ్యత ఎంతో ఉందని, పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ప్రకృతిని రక్షించుకోవడం మనందరి ప్రాథమిక బాధ్యత అని ఆమె గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి కె. నాగలక్ష్మి, మొదటి స్పెషల్ మేజిస్ట్రేట్ బి. వెంకటరావు, సెకండ్ స్పెషల్ మేజిస్ట్రేట్ ఎస్. శ్రీ రామ్, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏలూరి గోపాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు. వీరంతా కోర్టు ప్రాంగణంలో మొక్కలను నాటారు. ఈ వనమహోత్సవ కార్యక్రమంలో కొవ్వూరు బార్ అసోసియేషన్ న్యాయవాదులు, పోలీస్ అధికారులు మరియు కోర్టు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని తమవంతు సహకారం అందించారు.



# కొవ్వూరులో ఘనంగా యూకో బ్యాంకు నూతన శాఖ ప్రారంభం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు పట్టణంలో యూకో బ్యాంకు తన 53వ శాఖను శుక్రవారం నూతనంగా ప్రారంభించింది. మేరకవీధిలోని అభయాంజనేయ ఆలయం వెనుక ఏర్పాటు చేసిన ఈ బ్యాంకును కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వేంకటేశ్వర రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, బ్యాంకు ద్వారా ప్రజలకు మెరుగైన ఆర్థిక సేవలు అందుబాటులోకి రావాలని ఆకాంక్షించారు. బ్యాంకు జోనల్ మేనేజర్ ఎస్. శర్వానంద్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా 3,380 శాఖలతో సుమారు 6 లక్షల కోట్ల రూపాయల వ్యాపారాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఖాతాదారులకు వ్యవసాయ రుణాలు, చిన్న తరహా వ్యాపార రుణాలు మరియు బంగారు రుణాలను సరసమైన వడ్డీ రేట్లకే అందిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు టీవీ రామారావు, మద్దిపట్ల శివరామకృష్ణ, సూరపనేని చిన్ని, సుంకర సత్తిబాబు పోలిశెట్టి శివ బ్యాంకు మేనేజర్ భాణోదయకుమార్, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల పై బెదిరింపులకు పాల్పడితే సహించేది లేదు

## ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో మంత్రాలయం ఎస్సై కు వినతిపత్రం అందజేత

**మంత్రాలయం జూలై 10 నీలగిరి వార్త**

మంత్రాలయం: జర్నలిస్టుల వృత్తి ధర్మానికి ఆటంకం కలిగిస్తూ, బెదిరింపులకు పాల్పడే సంఘ వ్యతిరేక శక్తులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ నేతలు మండిపడ్డారు. కౌతాళంలో వైకాపా నేతల అక్రమ ఆక్రామణలపై వార్తలు రాసినందుకు గానూ మంత్రాలయం ఏబీఎన్ ఆంధ్రజ్యోతి రిపోర్టర్ వి.ప్రకాష్ రెడ్డిని ఫోన్ ద్వారా దూషించి, ప్రాణభీతి కలిగేలా బెదిరించిన వైఎస్ఆర్సీపీ కార్యకర్త బలరాంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం మంత్రాలయం స్థానిక పోలీసు స్టేషన్ లో ఎస్ఐ.మల్లికార్జున కు ఏపీయూడబ్ల్యూజే యూనియన్ తాలూక అధ్యక్షులు జయరాజ్ , ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏపియూడ్ల్యూజే తాలుకా అధ్యక్షులు మాట్లాడుతూ గత ఆరేళ్లుగా మంత్రాలయం నియోజకవర్గంలో ఏబీఎన్ ఆంధ్ర జ్యోతి రిపోర్టర్‌గా ఎంతో నిబద్ధతతో పనిచేస్తున్న వి.ప్రకాష్ రెడ్డి,టీవీ 5 రామస్వామి ఇటీవల కౌతాళంలో వైకాపా కార్యకర్తలు ప్రభుత్వ భూములు, వాగులను ఆక్రమించి ఇళ్లు నిర్మించిన ఉదంతంపై బాధితుల గోడును వివరిస్తూ సమగ్ర కథనాన్ని సేకరించారన్నారు. ఈ నిజాలను ఏబీఎన్ ఆంధ్రజ్యోతి మరియు టీవీ5 ఛానెళ్లలో ప్రసారం చేయడం జరిగిందని, ఈ వార్తా ప్రసారంపై కక్ష పెంచుకున్న అక్రమ నిర్మాణదారుడు, వైకాపా కార్యకర్త అయిన బలరాం అను వ్యక్తి గురువారం సాయంత్రం ప్రకాష్ రెడ్డికి ఫోన్ చేసి అత్యంత నీచమైన



పదజాలంతో దూషించడమే కాకుండా,నీ అంతు చూస్తా అంటూ తీవ్రంగా బెదిరించడం దుర్మార్గపు చర్య అని వారు మండిపడ్డారు. బెదిరింపులకు పాల్పడిన సదరు వ్యక్తిపై ఇప్పటికే పలు పోలీస్ స్టేషన్లలో పాత కేసులు ఉన్నాయని, ఇటువంటి నేర చరిత్ర కలిగిన వ్యక్తి బహిరంగంగా జర్నలిస్టును బెదిరించడం సిగ్గుచేటని జర్నలిస్టులు ఆవేదన వ్యక్తం చేశారు. నిరంతరం ప్రజాస్వామ్య రక్షణ కోసం, ప్రజల పక్షాన నిలిచే విలేకరులకు రక్షణ కరువైతే సహించేది లేదన్నారు ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే తాలూకు ప్రధాన కార్యదర్శి హుస్సేని, కార్యనిర్వాహక కార్యదర్శి సూర్య నారాయణ, మండల గౌరవ అధ్యక్షులు రానోజీ రావు, భీమరాయ్ , తదితరులు పాల్గొన్నారు.

# అధిక ఫీజులు వసూలు చేస్తున్న స్లేట్ స్కూల్ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలనీ

## స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన విద్యార్థి సంఘాల నాయకులు...

**మంత్రాలయం జూలై 10 నీలగిరి వార్త**

మంత్రాలయం మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయంలో రాయలసీమ అభ్యుదయ విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనురాధకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నాయకులు కృష్ణ, ఖాజా మాట్లాడుతూ మంత్రాలయం టౌన్ లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్న స్లేట్ మరియు గ్లోబల్ అలాగే వైష్ణవి పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని వారు అన్నారు. ముఖ్యంగా స్లేట్ పాఠశాల యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా 50% ఫీజు ఒకేసారి చెల్లించాలని విద్యార్థుల తల్లిదండ్రుల ను ఒత్తిడి చేయడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. అలాగే స్కూల్లోనే బుక్స్ బ్యాగ్, షూస్ అమ్ముతూ స్లేట్ పాఠశాలను వ్యాపార కేంద్రంగా మార్చారని ముఖ్యంగా ప్రభుత్వ మరియు జిల్లా కలెక్టర్ నిబంధనలను అతిక్రమించి జర్నలిస్ట్ పిల్లలకు ఫీజులో 50% రాయితీ ఇచ్చేది లేదు అనే తెగేసి చెప్పడం దారుణమని అన్నారు. స్లేట్ పాఠశాల యాజమాన్యం రేకుల డబ్బాలో కంటైనర్లలో పాఠశాల నడుపుతూ ధనార్జనే ధ్యేయంగా వ్యవహరిస్తున్నారు ఇకనైనా జిల్లా విద్యాధికారులు స్పందించి ఆయా పాఠశాలలపై చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు, ఉద్యమాలు చేపడతామని వారు హెచ్చరించారు.



# ఎస్ఐఆర్ ప్రక్రియలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించిన









## జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

శుక్రవారం ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై తహసిల్దార్లు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లతో గూగుల్ మీట్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో జూలై 20 లోపు డిజిటలైజేషన్ ప్రక్రియను తప్పనిసరిగా పూర్తి చేయాలన్నారు. జిల్లాలో ఇప్పటికీ 15 శాతం డిజిటలైజేషన్ ప్రక్రియ చేపట్టడం జరిగిందన్నారు. ప్రతి రోజు తప్పని సరిగా 15 శాతం డిజిటలైజేషన్ చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ప్రతిరోజు 100 మంది ఓటర్లను డిజిటలైజేషన్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

గ్రామాల్లో ముందస్తుగా టామ్ టామ్ ద్వారా, చెత్త సేకరించే వాహనాల ద్వారా సమాచారాన్ని అందించి ప్రక్రియ వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. డిజిటలైజేషన్ తక్కువగా ఉన్న పోలింగ్ స్టేషన్లను జిల్లా అధికారులు సందర్శించి సమీక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. ఐకెపి ఎపిఎం, ఫీల్డ్ అసిస్టెంట్లు, విఓఏ, రిసోర్స్ పర్సన్ ల సహకారం తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఏ ఒక్కరు ఓటు హక్కును కోల్పోకుండా చూడాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని కలెక్టర్ తెలిపారు. శని, ఆదివారాల్లో పూర్తిస్థాయిలో ఎస్ఐఆర్ ప్రక్రియలోపాల్గొనాలని కలెక్టర్ తెలిపారు. 13వ తేదీ ఉదయం లోపు 45 శాతం డిజిటలైజేషన్ పూర్తి కావాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తి అయ్యేంతవరకు అధికారులు సెలవుల్లో వెళ్ళడానికి వీలు లేదని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకటాచారి, అసిస్టెంట్ కలెక్టర్ (ట్రైని) సచిన్ బస్వరాజ్ గుట్టూరు, డిఆర్ఓ స్వర్ణలత, జెడ్పి సీఈఓ సుధీర్, డిఆర్డిఓ శ్రీనివాస్, డిపిఓ జయసుధ, మెప్మా పీడీ రవి కుమార్, డిఎంహెచ్ఓ సుధాకర్ లాల్, డిడబ్ల్యూఓ కాంతారావు, హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ నెమత్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# నవాబుపేట్ మండల కేంద్రంలో ని రైతు వేదికలో విత్తనాల పంపిణీ చేసిన

## ఏఎంసి చైర్మన్. గీత సింగ్ రాథోడ్

## మండల వ్యవసాయ అధికారి జ్యోతి

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం**

నవాబుపేట్ మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతులకు ఉచిత విత్తనాల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి జ్యోతి, ఏఎంసీ చైర్మన్ గీత సింగ్ రాథోడ్ , పిఎస్ఈఎస్. చైర్మన్ పి రామ్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులకు విత్తనాలు పంపిణీ చేశారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు సులభ రైతు పంపిణీ ద్వారా తక్కువ సబ్సిడీతో ధరలకు అందజేయడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విత్తనాలు కార్యక్రమం నిర్వహించారు దీనిద్వారా వ్యవసాయ ఖర్చులు తగ్గి దిగుబడి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో. నవాబుపేట మండలం కాంగ్రెస్ పార్టీ సర్పంచుల అధ్యక్షులు. కొండల్ యాదవ్. బల్వంత్ రెడ్డి, సర్పంచులు దాన నర్సింలు, అత్తాపూర్ సర్పంచ్ సంతోష్ రెడ్డి,నరసింహారెడ్డి, నాగిరెడ్డిపల్లి శేఖర్, తిమ్మారెడ్డిపల్లి ప్రభాకర్, ఎత్రాజ్పల్లి సర్పంచ్ జగన్ రెడ్డి మాజీ ఎంపీటీసీ పరమేశ్వర్ చారి, రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రాజనాల శ్రీహరి చూపు జనసేన వైపు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త


తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకోబోతోందా.. వరంగల్‌కు చెందిన సీనియర్ రాజకీయ నాయకుడు రాజనాల శ్రీహరి జనసేన వైపు అడుగులు వేస్తున్నారా.. తాజాగా చోటుచేసుకున్న పరిణామాలు రాష్ట్ర రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీస్తున్నాయి. రాజనాల శ్రీహరి శుక్రవారం జనసేన పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీలో చేరికకు సంబంధించిన అంశాలతో పాటు తెలంగాణలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, భవిష్యత్ రాజకీయ పరిణామాలపై ఇరువురు సుదీర్ఘంగా చర్చించినట్లు సమాచారం.జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి ఆధ్వర్యంలో ఈ కీలక భేటీ జరిగింది. తెలంగాణలో జనసేన పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేయడం, పార్టీ విస్తరణతో పాటు రాబోయే రోజుల్లో చేపట్టాల్సిన రాజకీయ కార్యాచరణపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించినట్లు తెలుస్తోంది.ఈ భేటీ సందర్భంగా రాజనాల శ్రీహరి, ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని పవన్ కళ్యాణ్ కి బహూకరించారు. అనంతరం తెలంగాణ రాజకీయ పరిస్థితులు, రాష్ట్రంలో జనసేన పార్టీ భవిష్యత్ కార్యాచరణపై ప్రత్యేకంగా చర్చించారు.రాబోయే రోజుల్లో తెలంగాణలో జనసేన పార్టీని మరింత బలమైన రాజకీయ శక్తిగా తీర్చిదిద్దే దిశగా కీలక అడుగులు పడుతున్నట్లు తాజా పరిణామాలు సంకేతాలిస్తున్నాయి. రాజనాల శ్రీహరి జనసేనలో చేరితే వరంగల్‌తో పాటు తెలంగాణ రాజకీయాల్లోనూ ప్రభావం చూపే అవకాశం ఉందనే చర్చ రాజకీయ వర్గాల్లో జోరుగా సాగుతోంది.మొత్తానికి... రాజనాల శ్రీహరి చూపు జనసేన వైపు మళ్లడం తెలంగాణ రాజకీయాల్లో హాట్‌టాపిక్‌గా మారింది. ఆయన జనసేనలో చేరిక తెలంగాణ కాంగ్రెస్‌కు రాజకీయంగా భారీ షాక్‌గా మారే అవకాశముందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.ఈ సమావేశంలో జనసేన పార్టీ వైస్ ప్రెసిడెంట్ బొంగునూరి మహేందర్ రెడ్డి ,తెలంగాణ రాష్ట్ర ఇన్‌ఛార్జ్ నేమూరి శంకర్ గౌడ్ , గ్రేటర్ హైదరాబాద్ నాయకులు శ్రీ రాధారం రాజలింగం గారు, తెలంగాణ ప్రచార కార్యదర్శి సాగర్ , తెలంగాణ రాష్ట్ర నాయకులు తనీష్ గారు మచ్చ సుధాకర్ పాల్గొన్నారు.



# షిరిడీలో వరంగల్ సభ్యుల పారాయణం, సాయి భజన.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

వరంగల్ నగరానికి చెందిన గోవిందాద్రి గోశాల విష్ణు సహస్రనామ పారాయణం గ్రూప్ సభ్యులు సమిష్టి షిరిడి యాత్ర విజయవంతంగా జరుపుకున్నారు. షిరిడీలోని సాయినాథుని సన్నిధిలో పారాయణం, సాయి భజన కొరకు వరంగల్ నుండి దాదాపు 85 మంది సభ్యులు గర్నేపల్లి మాధవి సుధాకర్ దంపతుల ఆధ్వర్యంలో ప్రత్యేకంగా బయలుదేరి వెళ్లి షిరిడీలో అంగరంగ వైభవంగా పారాయణం, భజన కార్యక్రమం నిర్వహించారు. షిరిడీలో గ్రూపు మహిళలు, పురుషులు అందరూ ఒకే విధమైన డ్రెస్ కోడ్, ఐడెంటిటీ కార్డు ధరించి భక్తి శ్రద్ధలతో పారాయణం, భజన చేయడం వేలాది మంది భక్తులతో పాటు షిరిడీ సంస్థాన్ సిఈఓ గోరక్ష గడికార్, అధికారుల ప్రశంసలు అందుకున్నారు. సాయి పల్లకి ఉత్సవంలో షిరిడీ పురవీధుల మీదుగా పారాయణం చేసే సాయి మందిరం స్టేజ్ వరకు ఆటపాటలతో సాయి నామాలు పాడుతూ నృత్యాలు చేస్తూ పల్లకి సేవ చేయడం తమ గ్రూపుకు దక్కిన అదృష్టంగా భావిస్తున్నామని గ్రూపు నిర్వాహకుడు గర్నేపెల్లి సుధాకర్ వెల్లడించారు. ఈ గ్రూపు సభ్యులు స్థానిక అష్టలక్ష్మీ దేవాలయంలో కూడా విష్ణు సహస్రనామ పారాయణం చేసి ఆలయ అధికారుల మన్ననలు పొందడం మరో విశేషం.




# అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలి.

పారిశుద్ధ్య నిర్వహణ సమర్ధవంతంగా జరగాలి.

క్షేత్రస్థాయిలో పలు అభివృద్ధి పనులను పరిశీలించిన.

జీడబ్ల్యూఎంసీ కమిషనర్ వెంకన్న.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులను నాణ్యతతో, నిర్దేశిత గడువులో పూర్తి చేయడంతో పాటు పారిశుధ్య నిర్వహణలో ఎలాంటి అలసత్వానికి తావు ఇవ్వొద్దని జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న అధికారులను ఆదేశించారు.శుక్రవారం కమిషనర్ క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ కాజీపేటలోని మార్కెట్, హనుమకొండలోని మేకలు, గొర్రెల వధశాల, హనుమకొండ ప్రెస్ క్లబ్ సమీపంలో నిర్మిస్తున్న కల్వర్టు పనులు, వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఆవరణలోని పారిశుధ్య నిర్వహణను పరిశీలించారు.ఈ సందర్భంగా కాజీపేట ఇంటిగ్రేటెడ్ మార్కెట్, హనుమకొండ వధశాలల నిర్వహణ తీరును అధికారులను అడిగి తెలుసుకుని, పరిశుభ్రత ప్రమాణాలను నిరంతరం పాటిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. హనుమకొండ ప్రెస్ క్లబ్ సమీపంలో నిర్మిస్తున్న కల్వర్టు పనుల పురోగతిని సమీక్షించిన కమిషనర్, పనులను మరింత వేగవంతం చేసి నాణ్యతతో పూర్తి చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వెంటనే వినియోగంలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.అనంతరం వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఆవరణలో పారిశుధ్య నిర్వహణను పరిశీలించిన కమిషనర్, ఆసుపత్రి పరిసరాల్లో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, పారిశుధ్య పనులు నిరంతరాయంగా కొనసాగిస్తూ రోగులు, వారి సహాయకులకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని అధికారులకు సూచించారు.ఈ క్షేత్రస్థాయి పర్యటనలో సూపరింటెండింగ్ ఇంజనీర్ రాజ్‌కుమార్, సీఎంహెచ్‌వో డా. రాజారెడ్డి, ఇన్‌చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, వెటర్నరీ వైద్యులు డా. గోపాల్‌రావు, ఎంహెచ్‌వో డా. రాజేష్, ఈఈ రవికుమార్, డీఈ సారంగం, ఏఈ హరికుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు.



# పరిశుభ్రతలో నిర్లక్ష్యానికి తావు ఇవ్వొద్దు.

తడి చెత్త సేకరణను 100 టన్నులకు పెంచాలి.

శానిటేషన్, అర్బన్ మలేరియా నివారణ చర్యలపై అధికారులతో సమీక్ష నిర్వహించిన.

జీడబ్ల్యూఎంసీ కమిషనర్ వెంకన్న.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

నగర పరిశుభ్రతను అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ప్రతి డివిజన్‌లో పారిశుధ్య నిర్వహణను మరింత సమర్థవంతంగా చేపట్టాలని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి. వెంకన్న శానిటరీ ఇన్‌స్పెక్టర్లను ఆదేశించారు.శుక్రవారం జీడబ్ల్యూఎంసీ ప్రధాన కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, అర్బన్ మలేరియా విభాగ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కమిషనర్ పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.నగరంలోని ప్రధాన రహదారులు, బహిరంగ ప్రదేశాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, అనధికారికంగా ఏర్పాటు చేసిన పోస్టర్లు, ఫ్లెక్సీలు, బ్యానర్లను టౌన్ ప్లానింగ్, డీఆర్ఎఫ్ బృందాల సహకారంతో వెంటనే తొలగించాలని సూచించారు.వాణిజ్య సంస్థలు తప్పనిసరిగా ట్విన్ బిన్స్ ఏర్పాటు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తున్న వారిపై జరిమానాలు విధించాలని ఆదేశించారు. ప్రతి డివిజన్‌లో పారిశుధ్య పనుల పురోగతిని వారానికోసారి సమీక్షకు సమర్పించాలని తెలిపారు. రానున్న 15 రోజుల్లో నగర పారిశుధ్యంలో స్పష్టమైన మార్పు కనిపించేలా కృషి చేయాలని సూచించారు.త్వరలో ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యంతో ఏర్పాటు కానున్న కంప్రెస్డ్ బయో గ్యాస్ (సీబీజీ) యూనిట్ సమర్థవంతంగా పనిచేయాలంటే ప్రతిరోజూ 100 టన్నుల తడి చెత్త సేకరించి డంప్‌యార్డుకు తరలించడం అత్యవసరమని పేర్కొన్నారు. ఇందుకోసం ప్రతి ఇంటి నుంచి తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించే విధానాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలని ఆదేశించారు.ఇటీవల అమ్మవారిపేటలో ప్రారంభమైన 150 కేఎల్‌డీ సామర్థ్యం గల మల శుద్ధీకరణ కేంద్రానికి ప్రతిరోజూ మల వ్యర్థాలను క్రమబద్ధంగా తరలించాలని, నగరంలో అనధికారికంగా మల వ్యర్థాలను పారబోస్తున్న సెప్టిక్ ట్యాంకర్లపై కఠిన చర్యలు తీసుకొని భారీ జరిమానాలు విధించాలని సూచించారు. వాటి కదలికలపై ఫీల్డ్ సిబ్బంది నిరంతర నిఘా ఉంచాలని ఆదేశించారు.అర్బన్ మలేరియా విభాగం పనితీరును సమీక్షిస్తూ, వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల నివారణకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని సూచించారు. డ్రైన్లలో దోమల లార్వా నిర్మూలన కోసం స్ప్రేయింగ్, నిల్వ నీటిలో ఆయిల్ బాల్స్ వినియోగం, ఫాగింగ్ కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని ఆదేశించారు.ఈ సమావేశంలో ముఖ్య ఆరోగ్య అధికారి డా. రాజారెడ్డి, ఎంహెచ్ఓ డా. రాజేష్, శానిటరీ సూపర్‌వైజర్లు భాస్కర్, నరేందర్, గోల్కొండ శ్రీను, హెల్త్ ఇన్‌స్పెక్టర్ మధుకర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.




# విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని.

## వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

ప్రభుత్వ విద్యాసంస్థల బలోపేతానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ వరంగల్ నగరంలోనీ రంగసాయిపేట గవిచర్ల క్రాస్‌రోడ్ విద్యారంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం గౌచర్ల క్రాస్‌రోడ్‌లో వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా ూ×ూఖీ జిల్లా కార్యదర్శి ల్యాథల్లా శరత్, ూఖీ× జిల్లా కార్యదర్శి పైసా గణేష్, ూణూఖ జిల్లా సహాయ కార్యదర్శి దండు వినయ్, ూ×ూదీ జిల్లా నాయకుడు తాజ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. రాష్ట్రానికి వెంటనే పూర్తి స్థాయి విద్యాశాఖ మంత్రిని నియమించాలని, 27 వేల ప్రభుత్వ పాఠశాలలను మూసివేసే ఆలోచనను విరమించుకుని ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేసే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్, బెస్ట్ అవైలబుల్ స్కీమ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులను నియంత్రించే సమగ్ర చట్టాన్ని తీసుకురావాలని కోరారు. అలాగే ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతులు కల్పించి, ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్-టీచింగ్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ూ×ూఖీ జిల్లా నాయకులు వరప్రసాద్, కార్తీక్, కౌశల్,ూ×ూదీ జిల్లా నాయకులు షారుక్, వసీం, సలీం, ప్రశాంత్, ప్రవీణ్, మహేష్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.




# 26 డివిజన్ లో శ్రీ ఎల్లమ్మ గుడి లో నేడు చీరల పంపిణి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల 26 డివిజన్ చార్ బౌలి లో ఎల్లమ్మ దేవస్థానం లో చైర్మన్, మాజీ కార్పొరేటర్ తత్తరి లక్ష్మణ్ అధ్యక్షతన సుమారు 1500 మంది నిరు పేద మహిళలకు అమ్మవారి చీర లను పంపిణి చేశారు.ముఖ్య అధికదిగా మాజీమంత్రి ప్రస్తుత ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, రాష్ట్ర బీ. సీ. ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ సిరిసిల్ల, రాజయ్య,రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, చేతుల మీదుగా పంపిణి చేశారు.అనంతరం సారన్న మాట్లాడుతూ ఎల్లమ్మ దేవస్థాన కమిటి మిత్ర యూత్ అసోసియేషన్ లక్ష్మి పురం ఎల్. బీ.నగర్ ఆద్యర్వశీలో గత 20 సం॥రలుగా అమ్మ వారి చీరెలను -నిరుపేద మహళలకు పంపిణి చేయడం పట్ల కమిటిని అభినశీదించారు, ఈ కార్యక్రమం లో పి. సీ. సీ. డెలిగేట్ మెంబర్ నల్గొండ రమేష్, మాజీ స్టాండిశీగ్ కమిటె చైర్మన్ మాజీ కార్పొరేటర్స్ గుండేటి నరేంద్రకుమార్,బస్వరాజు శిరీష -శ్రీమాన్, వరంగల్ జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ సోమ లక్ష్మి, సీనియర్ మహిళా నాయకురాలు గిరిగిరి పుష్పక్క, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కురివి పరమేష్, గొంటి గోపి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోరంటల రాజు, ఎన్. ఎస్. యూ. ఐ. మాజీ అధ్యక్షులు చాగంటి శ్రీనివాస్,నారగోని స్వప్న, దేవస్థాన కమిటి నెల్లుట్ల యెల్లయ్య, ఈగ శంకర్, సలహాదారులు రామా. బాబురావు, శనిగరం శ్రీధర్, (ప్రతాపగిరి గణేష్, భోగ నాగరాజు, మహారాజు - శ్రీకాంత్ , నెల్లుట్ల బాబు , నెల్లుట్ల -పెద్ద కుమార్, శ్రీరంశెట్టి శ్రీకాంత్ , మార్త యుగేందర్ , బూర హరికృష్ణ, తత్తరి ప్రసాద్, వెంగల సత్యనారాయణ, శ్యామలకుమార్, పద్మ, వాణి, విజయ, లతో పాటు మహిళలు పెద్ద ఎత్తున హా జరైనరాని వారు తెలిపారు.




# ఆర్ట్స్ కళాశాలలో అభివృద్ధి పనులను ప్రారంభించిన వీసీ.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను వీసీ ఆచార్య కర్నాటి ప్రతాపరెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రూ.10 లక్షల వ్యయంతో నిర్మించిన విద్యార్థుల ఆధునిక మరుగుదొడ్లను ప్రారంభోత్సవం చేశారు.ఈ కార్యక్రమంలో కాకతీయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం, కేయూ అభివృద్ధి అధికారి ప్రొఫెసర్ వాసుదేవ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వీసీ ఆచార్య కర్నాటి ప్రతాపరెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అత్యుత్తమ మౌలిక వసతులు కల్పించడం విశ్వవిద్యాలయ ప్రధాన లక్ష్యమని అన్నారు. విద్యార్థులు సౌకర్యవంతమైన, పరిశుభ్రమైన, సురక్షితమైన వాతావరణంలో విద్యాభ్యాసం కొనసాగించేలా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను దశలవారీగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. విద్యార్థుల అవసరాలను ఎప్పటికప్పుడు గుర్తించి, కళాశాలల్లో మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రెహమాన్, సహాయక రిజిస్టర్ శ్రీలత ,అధ్యాపకులు, కేయూ ఇంజనీర్ డాక్టర్ సత్యనారాయణ అధికారులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# టీఎస్‌జేయూ ఆధ్వర్యంలో 'సే నో టు డ్రగ్స్' 2కే ర్యాలీ.

**కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరణ.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

మాదక ద్రవ్యాల నిర్మూలనపై సమాజంలో అవగాహన కల్పించేందుకు తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టీఎస్‌జేయూ) రాష్ట్ర అధ్యక్షులు నారగౌని పురుషోత్తం ఆదేశాల మేరకుహనుమకొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 23న "సే నో టు డ్రగ్స్" నినాదంతో 2కే అవగాహన ర్యాలీ నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువతను మాదక ద్రవ్యాల బారిన పడకుండా కాపాడేందుకు అవగాహన కార్యక్రమాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. సమాజ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని టీఎస్‌జేయూ చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, ర్యాలీ విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌జేయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, హన్మకొండ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి హరికృష్ణ, జిల్లా కోశాధికారి సల్మాన్ ఖాన్, జిల్లా ప్రచార కార్యదర్శి అజీమ్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. యువత, విద్యార్థులు, ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని వారు కోరారు.




# గ్రేటర్ వరంగల్‌లో సెప్టిక్ ట్యాంకుల క్రమబద్ధమైన డిస్లడ్జింగ్‌పై అవగాహన.

**పోస్టర్లను విడుదల చేసిన జీడబ్ల్యూఎంసీ కమిషనర్ వెంకన్న.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

అభ్యుదయ సేవా సమితి స్వచ్ఛ వరంగల్ పౌర సంఘాల వేదిక సంయుక్త ఆధ్వర్యంలో గృహాలు, అపార్ట్‌మెంట్లు వాణిజ్య భవనాల్లో సెప్టిక్ ట్యాంకుల క్రమబద్ధమైన డిస్లడ్జింగ్‌పై ప్రజల్లో అవగాహన కల్పించే పోస్టర్లను రూపొందించారు. ఈ పోస్టర్లను నేడు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వెంకన్న విడుదల చేశారు.
ఈ సందర్భంగా కమిషనర్ వెంకన్న మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం సెప్టిక్ ట్యాంకుల నిర్వహణపై ప్రత్యేక చట్టాన్ని అమలు చేస్తున్నదని తెలిపారు. ప్రతి గృహం, అపార్ట్‌మెంట్ మరియు వాణిజ్య భవనంలోని సెప్టిక్ ట్యాంకును తప్పనిసరిగా మూడు సంవత్సరాలకు ఒకసారి శుభ్రపరచాలని సూచించారు. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ సెప్టిక్ ట్యాంకులను డిస్లడ్జింగ్ చేయిం చుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే, సెప్టిక్ ట్యాంకుల డిస్లడ్జింగ్ వాహనాల యజమానులు గృహాల నుండి సేకరించిన మలిన వ్యర్థాలను ఎట్టి పరిస్థితుల్లోనూ రోడ్ల పక్కన, కాలువల్లో లేదా ఇతర ప్రదేశాల్లో పారబోసకుండా, తప్పనిసరిగా అమ్మవారిపేటలో ఉన్న ఫీకల్ స్లడ్జ్ ట్రీట్మెంట్ ప్లాంట్ కు తరలించి అక్కడే శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించాలని సూచించారు. ఇలా చేయడం ద్వారా ప్రజారోగ్యం పరిరక్షించబడటంతో పాటు పర్యావరణ కాలుష్యం నివారించవచ్చని అన్నారు. అభ్యుదయ సేవా సమితి అధ్యక్షులు మండల పరశురాములు మాట్లాడుతూ తమ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కమ్యూనిటీ స్థాయిలో, గృహ యజమానులు, అపార్ట్‌మెంట్ అసోసియేషన్లు ప్రజల్లో సెప్టిక్ ట్యాంకుల క్రమబద్ధమైన డిస్లడ్జింగ్‌పై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి కుటుంబం ఈ కార్యక్రమంలో




భాగస్వామ్యం కావాలని, పరిశుభ్రమైన వరంగల్ నిర్మాణానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెప్టిక్ ట్యాంక్ వాహన యజమాని బండి మానెమ్మపాజెక్ట్ కోఆర్డినేటర్ రాజ్‌మోహన్ రెడ్డి, అభ్యుదయ సేవా సమితి సభ్యులు, స్వచ్ఛ వరంగల్ పౌర సంఘాల వేదిక ప్రతినిధులు, సెప్టిక్ ట్యాంక్ వాహన యజమానులు మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# జీడబ్ల్యుఎంసీ జవాన్ నిజాయితీకి నిలువెత్తు సాక్ష్యం

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

గీసుగొండ మండలానికి చెందిన సాశీబశివరావు మధ్యాహ్నం సమయంలో పోగొట్టుకున్న 7.5 గ్రాముల బంగారాన్ని, వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 18వ డివిజన్‌లో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య సానిటరీ జవాన్ శ్రీ సోమరాతి రణదీర్ తన నిజాయితీ, బాధ్యత, మంచి మనసుతో గుర్తించి యజమానికి క్షేమంగా అందజేశారు. సోమరాతి రణదీర్ నిజాయితీ, సేవాభావం అభినందనీయం. ఇలాంటి ఉద్యోగులు సమాజానికి ఆదర్శప్రాయులు. ఆయనకు హృదయపూర్వక అభినందనలు.





# సమాజంలో మానవ సంబంధ బాంధవ్యాలు తగ్గాయి.

**శ్రీరాముడిలా బ్రతకాలి అహోబిల జీయర్ స్వామి వారి పిలుపు.**

**జగదాచార్య చిన జీయర్ స్వామి వారి తిరునక్షత్ర సందర్భంగా.**

**గ్రామ గ్రామాన శ్రీరామహృదయ ప్రచారం కళశ స్పర్శ.**

శుక్రవారం మధ్యాహ్నము 12 గంటలకు స్థానిక అదాలత్ వెనక శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన వికాస తరంగిణి కార్యకర్తల కార్యవర్గ సభ్యుల మహిలల సమావేశం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు శ్రీ బచ్చు.రాధాకృష్ణ వారి ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారి మంగళషాషనాలతో ఈ రోజున మన అచ్చార్యులు ముఖ్య అతిధిగా విచ్చేసి సభనుద్దెశించి మాట్లాడుతున్న శ్రీ అహోబిల రామానుజ జీయర్ స్వామి వారు కార్యకర్తల, నూతన సభ్యులచే శ్రీ రామ హృదయం అనే టైటిల్ ద్వార మన ఇష్టడు జగదాచార్య శ్రీ చిన జీయర్ స్వామి వారి 70 వ తిరునక్షత్రం సందర్భంగా మనము మహాత్కార్యంగా సమాజంలో అంతరించి పోతున్న మానవత విలువలు కుటుంబంలో తల్లి తండ్రి పిల్లలు క్రమశిక్షన, మంచి నడవడిక, చదవు పై శ్రద్ద ఆర్థులకి సహాయము, భక్తి బావం యువత లో ఛిన్న వయస్సులోనే అలవార్చుకోవాలని, తల్లి తండ్రులు పిల్లలపై శ్రద్ద పెట్టాలని, నేటి సమాజంలో సంబంధ బాంధవ్యలు తగ్గిపోయాయని, తల్లిని కొడుకు చంపడం, లేదా కొడుకును తల్లి చంపడం చాలా బాధాకరం అని అందరూ మనశాంతికై ఆలయ దర్శనం చేసుకోవాలని క్రమశిక్షణ తో, సమాజంలో ఒక మార్పు ఇప్పటి నుండే తీసుకురావాలని ముక్యంగా స్వామి వారి తిరునక్షత్రము అంటే వారి నడవడిక శ్రీరాముడంతటి లక్షణాలు ఉన్నాయి అవి మన పిల్లలకి ఉండాలని ఇట్టి ఆచార్య ఆలోచన సమాజంలో మార్పు కై సేవ చేసి ఇంటింటి కి వెల్లి కళశములో బియ్యం సేకరణ మండలంలోని గ్రామ గ్రామాన కలశం ప్రజలందరూ స్పర్శ చెయ్యి తో తకాలనీ దండం పెట్టాలని అందులో పిడికెడు బియ్యం వెయ్యాలని అదే గ్రామంలోని ఆలయంలో అక్కడి అర్చకుడి ద్వార ప్రసాదంగా నీవేదని సమర్పణ అందరికి అందాలని, నేరుగా ఇదే రాష్ట్రము దేశ వ్యాప్తంగా భక్తి ఉద్యమ ఈ కార్యం జయప్రదం చెయ్యాలని ఇవే కళాశాలతో ముంచింతల్ లో ని శ్రీరాముడికి మహా కుంబాభిషేకం మన స్పర్శ ద్వారా చేయడం



చిన జీయర్ స్వామి వారి స్వహస్తాలతో అభిషేకం జరుగుద్ది, కావున ఇట్టి పుణ్య కార్యం గ్రామంలో ని ప్రజలకు, విద్యార్థి దశలోని యువతతో ఇట్టి భగవత్ కార్యం అందరూ చేసి మీ కుటుంబాలు శుభిక్షంగా ఉండాలని అందరికి మంగళషాషనాలు అందజేసారు, చివరగా శ్రీబచ్చు.రాధాకృష్ణ మాట్లాడుతూ ఇట్టి కళశాల శ్రీ. రామహృదయం అందరూ సభ్యులు మహిళలు డివిజన్ స్థాయి మండల స్థాయి గ్రామాల్లో విసృత ప్రచారం చెయ్యాలని వీడియో ఫొటోస్ మాకు పంపాలని, భజన బృందలు, కోలాటాలు, శ్రీవైష్ణవ సంఘాలు, గ్రామంలోని అర్చకులు ఆధ్యాత్మిక బావాజాలంలో ఉన్న పెద్దలతో మమేకమై విశృత ప్రచారం కళశ స్మర్ష బియ్యం సమర్పణ, అట్టి వాటిని సేకరణ చేసుకోవాలని చివరగా గ్రామం లో పెద్ద కూడలిలో సస్తంగ్ నిర్వహించుకోవాలని చెప్పారు, ఇట్టి కార్యక్రమం దైవ కార్యంలో మనవంతు ఖర్చు చేస్తూ ముందుకు వెళ్లాలని దాతలు అక్కరలేదు, మనమే సమాజలో ఈ జన్మకి మంచి పని చెయ్యాలని చెప్పారు, వివిధ ఉమ్మడి జిల్లా వరంగల్ నుండి వీటి సభ్యులు నర్సంపేట శాఖ, తిరుమలయ్యపాలెం, దేశాయి పేట, వరంగల్, హాసంపర్తి, కాజిపేట తదితర సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు, చివరగా అల్పాహారాముతో కార్యక్రమం ముగిసింది ఇట్టి సమావేశానికి సుమారు 400 మంది హాజరయ్యారు.

# ఉద్యమకారుల సంక్షేమ మరిచిన పాలకులు.

**కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో మోసపూరిత వాగ్దానాలు.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమించిన ఉద్యమకారుల సంక్షేమం కోసం పాటుపడుతామని అసెంబ్లీ ఎన్నికల కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో పేర్కొని మోసపూరిత వాగ్దానాలు కుమ్మరించి అధికారంలోకి వచ్చిన తర్వాత నేడేమో రాష్ట్ర ప్రభుత్వం కమిటీలు వేసి కాలయాపన గావించి ఉద్యమకారులను మోసగించడానికి ప్రయత్నిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ విధానం సరి అయినది కాదని వరంగల్ ఉమ్మడి జిల్లాల ఉద్యమకారుల సంఘం కన్వీనర్ మరుపల్ల రవి ఆవేదన వ్యక్తం చేశారు శుక్రవారం రోజున కరీ మాబాదులోని ఎస్కే గౌడ్ కళాభవనంలో కన్వీనర్ మరుపల్ల రవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఉద్యమకారులు పలు తీర్మానం లు చేశారు. 1 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా ప్రతి ఉద్యమకారునికి 250 గజాలు ఇంటి స్థలం ప్రతినెల 25 వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని తీర్మానించినది 2) ఉద్యమకారు ల సంక్షేమం కోసం నియమించిన కేకే కమిటీని రద్దు పరచాలి 3) ఉద్యమకారులలో ఎవరైనా మరణించినచో అట్టి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వం ఇచ్చు 250 గజాల స్థలం ప్రతినెల 25 వేల పెన్షన్ వర్తింపజేయాలని తీర్మానించ నైనది 4) తెలంగాణ ఉద్యమకారులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే దశలవారీగా ఉద్యమాలు చేపట్టాలని తీర్మానించనైనది ఈ సమావేశంలో ఉద్యమకారులు నాగవెల్లి సాంబయ్య, మేకల ఎల్లయ్య, బసి కే రాజేందర్,కెంచ ఆనంద్, భాష బోయిన రామకృష్ణ, సోమ మధుకర్,, నేల మల్లమ్మ, గుడికందోజు అనిత, బోగోజు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా ట్యాంక్ మైసమ్మ దేవత 11వ వార్షికోత్సవ వేడుకలు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

ట్యాంక్ మైసమ్మ దేవత అనుగ్రహం వలన ప్రజలు కోరుకున్న కోరికలు దేవత నెరవేర్చడం వలన భక్తులు అధిక సంఖ్యలో ప్రతిరోజు పూజలు నిర్వహించడం జరుగుతుందని 40వ డివిజన్ మాజీ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు ఉర్సు కరీమాబాద్ లో ట్యాంక్ మైసమ్మ దేవత ను ప్రతిష్టించి11 సంవత్సరాలు కావస్తున్నందున శుక్రవారం రోజున మాజీ కార్పొరేటర్ మరుపల్ల రవి పూజా కార్యక్రమంలో పాల్గొనినారు 11వ వార్షికోత్సవం సందర్భంగా మైసమ్మ దేవతకు పూజార్లు అభిషేకం చేసి పూజలు నిర్వహించినారు మైసమ్మ దేవతను దర్శించుకున్న భక్తులు వారి కోరికలు ఫలించినందుకు మైసమ్మ తల్లికి కోళ్లను బలి ఇచ్చి చీరలు టెంకాయలు కట్న కానుకలను సమర్పించినారు ఈ 11వ వార్షికోత్సవంలో నిర్వాహకులు ఆకుతోట రమేష్, ఆకుతోట రామ్, ఆకుతోట సుధాకర్, ఆకుతోట ప్రవీణ్, బండారి నవీన్ ఆవుల శ్రీకాంత్, మదూరి రమేష్, ఆకుతోట లింగయ్య, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# అర్హులైన ప్రతీ జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలి.

**మెట్రో రైల్ పాసులను సైతం ఉచితంగా ఇవ్వాలి..**

**రైల్వే పాసుల కోసం రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి సిఫారసు చేయాలి..**

**ఈ నెల 13 న జరుగబోయే ఛలో కలెక్టరేట్ ను జయప్రదం చేయండి.**

**టీడబ్ల్యూజేఎఫ్**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

అర్హులైన ప్రతీ జర్నలిస్టుకు ఆంక్షలు లేకుండా అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని, మెట్రో రైల్ పాసులను ఉచితంగా ఇవ్వాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) వరంగల్ జిల్లా అధ్యక్షుడు పోడేటి అశోక్, కార్యదర్శి చిలువేరు శ్రీకాంత్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మచ్చిక వెంకటేశ్వర్లు, ఈర్ల సురేందర్, జిల్లా కోశాధికారి గాయపు రాజురెడ్డి, జాతీయ కౌన్సిల్ సభ్యుడు అనంతుల రమేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం అందుబాటులో ఉన్న ఆఫీస్ బేరర్స్ సమావేశం కాశిబుగ్గలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 13 న జరుగబోయే ఛలో కలెక్టరేట్ కార్యక్రమానికి జర్నలిస్టులు తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు రైల్వే పాసుల కోసం రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి సిఫారసు చేయాలని విజ్ఞప్తి చేశారు. అర్హులైన జర్నలిస్టులకు ఇండ్లస్థలాలు ఇవ్వాలని, జర్నలిస్టుల హెల్త్‌కార్డులతో అన్ని కార్పొరేట్ ఆస్పత్రుల్లో వైద్య సేవలు అందించాలని కోరారు. ఆర్టీసీ బస్సులతోపాటు మెట్రో రైల్ పాసులను సైతం ఉచితంగా ఇవ్వాలన్నారు. జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఉచిత విద్యను అందించేలా ప్రభుత్వం ఆదేశాలివ్వాలని విజ్ఞప్తి చేశారు.



# డయల్-100కు తక్షణ స్పందన

## చెరువులో దూకిన మహిళను ప్రాణాలతో కాపాడిన పిట్లం పోలీసులు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

పిట్లం పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం సాయంత్రం సుమారు 7:00 గంటలకు, స్థానిక రామాలయం చెరువులో ఓ మహిళ ఆత్మహత్య చేసుకునేందుకు దూకినట్లు డయల్-100కు సమాచారం అందింది. సమాచారం అందుకున్న వెంటనే పిట్లం ఎస్ఐ ఆంజనేయులు తన సిబ్బంది నవీన్, నదీమ్, చంద్రయ్యతో కలిసి ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా పిట్లం సర్పంచ్ చంద్రశేఖర్, గజ ఈతగాళ్లు గున్నింగి సాయిలు, అబ్బుగాని లచ్చయ్య సహకారంతో చెరువులో ఉన్న మహిళను సురక్షితంగా బయటకు తీసి ప్రాణాలతో కాపాడారు. అనంతరం వెంటనే 108 అంబులెన్స్ ద్వారా ఆమెను చికిత్స నిమిత్తం సమీప ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక విచారణలో కుటుంబ కలహాల కారణంగా ఆమె ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు తెలిసింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ మాట్లాడుతూ, డయల్-100కు వచ్చే ప్రతి అత్యవసర సమాచారంపై పోలీసులు అత్యంత వేగంగా స్పందిస్తూ ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణకు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటారని తెలిపారు. కుటుంబ లేదా వ్యక్తిగత సమస్యలతో ఎవరూ ఆత్మహత్య వంటి తీవ్ర నిర్ణయాలు తీసుకోవద్దని, అలాంటి పరిస్థితుల్లో కుటుంబ సభ్యులు, స్నేహితులు లేదా పోలీసులను సంప్రదించి సహాయం పొందాలని సూచించారు. డయల్-100కు సమాచారం అందించడంతో పాటు, సమయస్ఫూర్తితో స్పందించి మహిళ ప్రాణాలను కాపాడిన పిట్లం ఎస్ఐ ఆంజనేయులు, పోలీసు సిబ్బంది, పిట్లం సర్పంచ్ చంద్రశేఖర్, గ్రామస్తులను, గజ ఈతగాళ్లు గున్నింగి సాయిలు, అబ్బుగాని లచ్చయ్యలను జిల్లా ఎస్పీ అభినందించారు.





## సోషల్ మీడియాలో వ్యక్తిగత ఫోటోలు పంచుకునేటప్పుడు యువతులు అప్రమత్తంగా ఉండాలి.

### షీ టీమ్ ఎస్సై యాదగిరి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

తెలియని ప్రదేశాలకు ఒంటరిగా ప్రయాణించే మహిళల భద్రతకు 'టీ-సేఫ్' యాప్ ఎంతో కీలకం.ఆకతాయిల వేధింపులు ఎదురైతే భయపడకుండా తక్షణమే షీ టీమ్ పోలీసులకు సమాచారం ఇవ్వాలి.?ఆన్లైన్ మోసాలకు గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలి.?బాధితుల వివరాలు అత్యంత గోప్యంగా ఉంచి కౌన్సిలింగ్ తో పాటు నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటాం.




## అక్రెడిటేషన్ కార్డుల జారీలో నిర్లక్ష్యం డీపీఆర్వో సరెండర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి డీపీఆర్వో తిరుమలను కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఐఅండ్ పీఆర్ కమిషనరేట్‌కు సరెండర్ చేశారు. జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీలో నిర్లక్ష్యం వహించడంతో పాటు వారిపట్ల అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారన్న ఆరోపణల నేపథ్యంలో కలెక్టర్ ఈ నిర్ణయం తీసుకున్నారు.గత కొంత కాలంగా డీపీఆర్వో కు, జర్నలిస్టులకు మధ్య విభేదాలు కొనసాగుతున్నాయి. అక్రిడిటేషన్ కమిటీ ఫైనల్ చేసిన జాబితా ప్రకారం కార్డులు జారీ చేయడంలో డీపీఆర్వో నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై జర్నలిస్టులు అసంతృప్తితో ఉన్నారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాల సమయంలో డీపీఆర్వో తీరును నిరసిస్తూ జర్నలిస్టులు ధర్నా కూడా చేపట్టారు. ఇటీవల అక్రెడిటేషన్ కార్డుల జారీ అంశంపై జర్నలిస్టులు, అక్రెడిటేషన్ కమిటీ సభ్యులు కలెక్టర్‌కు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. అయినా ఆమె తీరులో మార్పు రాకపోవడంతో బదిలీ చేయాలని లేదా సొంతశాఖకు సరెండర్ చేయాలని జర్నలిస్టులు పట్టుబట్టారు. దీంతో కలెక్టర్ చర్యలు తీసుకుని ఆమెను కమిషనరేట్ కు సరెండర్ చేశారు. ప్రస్తుతం ఇన్‌ఛార్జి డీపీఆర్వోగా అడిషనల్ కలెక్టర్ గిరికి బాధ్యతలు అప్పగించారు.




## సరూర్నగర్ లో కాంచీపురం "వరలక్ష్మి సిల్క్స్ వైభవంగా ప్రారంభోత్సవం

**ఎల్బీనగర్ నీలగిరి వార్త,జులై 10,**

దిల్సుక్నగర్లో కాంచీపురం, వరలక్ష్మి సిల్క్స్ యొక్క రెండవ బ్రాంచ్ ని అట్టహాసంగా బంధుమిత్రుల సమక్షంలో నిర్వాహకులు పి శ్యాం కుమార్ రిబ్బన్ కట్ చేసి జ్యోతి ప్రజ్వలన చేసి వైభవంగా ప్రారంభించారు .ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో బంధుమిత్రులు అధిక సంఖ్యలో పరిసర ప్రాంత ప్రజలు పాల్గొన్నారు. మా మొదటి బ్రాంచ్ కస్టమర్స్ మా వస్త్రాలను ఆదరించి అభిమానించి కొనుగోలు చేస్తున్నారని ఇదే తరహాలో ఈ రెండవ బ్రాంచ్ ని ప్రారంభించాము. కస్టమర్స్ మా దేవుళ్ళు అని తెలియజేశారు మా ప్రత్యేకతలు హోల్ సేల్ గా అందిస్తున్నాము, 5000 రూపాయల చీరల కొనుగోలుపై ఐదు వేల రూపాయల కంచి పట్టుచీర ఉచితం ,కంచి సెమీ పట్టు లైట్ వెయిట్ శారీస్ రెండు ఐదు వేలకే అందిస్తున్నాము, కంచిపట్టు వస్త్ర కళాశారీస్‌యి 2499 రూ, అందిస్తున్నాం కంచి పట్టు మ్యాచ్ శారీస్ 999 నుండి ప్రారంభం, సెమీకుప్పడం మూడు చీరలు 1000 రూపాయలు, గద్వాల్ పట్టు శారీస్ వన్ ప్లస్ వన్ 1999, కంచి పడిన పట్టు శారీస్ 1999 రూపాయలకు అందిస్తున్నాము, ప్రారంభోత్సవం సందర్భంగా పదివేల రూపాయల కొనుగోలుపై గోల్డ్ కాయిన్ ఉచితంగా అందిస్తున్నాము, 5000 కొనుగోలుపై కంచి పట్టు శారి ఫ్రీ అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మేనేజర్ తులసీదాస్, సిబ్బంది బంధుమిత్రులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు అని తెలియజేశారు.



## శ్రీనిధి స్కీం పురోగతిపై సమీక్ష సమావేశంలో పాల్గొన్న.

### జిల్లా కలెక్టర్ డా. సత్య శారద.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

శ్రీనిధి కార్యక్రమం అమలు, రుణాల పంపిణీ, స్వయం సహాయక సంఘాల ఆర్థిక సాధికారతకు సంబంధించిన అంశాలపై జిల్లా పరిషత్ సమావేశం హాలులో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. సత్య శారద పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అర్హులైన స్వయం సహాయక సంఘాల సభ్యులకు శ్రీనిధి ద్వారా అందించే రుణాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.మహిళా సంఘాల ఆర్థికాభివృద్ధికి దోహదపడే కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.శ్రీనిధి లక్ష్యాల సాధన, రుణాల మంజూరు, తిరిగి చెల్లింపుల పురోగతి, సంఘాల బలోపేతానికి చేపట్టాల్సిన చర్యలపై సమావేశంలో సమీక్షించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీ వైవి గణేష్,శ్రీనిధి జోనల్ ఆఫీసర్ ఎస్.ఎన్., ఆర్.ఎం. సైదిరెడ్డి, జెడ్ఎస్ఎస్ అధ్యక్షురాలు రజిత, ట్రెజరర్, జాయింట్ సెక్రటరీ, ఏపీఎంలు, డీపీఎంలు, ఐబీ ప్రతినిధులు, మెప్మా డీఎంసీ, సీఓఎస్‌తో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## జర్నలిస్టులకు రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించాలని

### ఖమ్మం ఆర్ఎం కు వినతి పత్రం

### టిడబ్ల్యూజెఎఫ్ హెచ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నానబాల,అర్వపల్లి

**ఖమ్మం, నీలగిరి వార్త జూలై10:**

జర్నలిస్టులకు ఆర్టీసీ బస్సుల్లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని టి డబ్ల్యూ జె ఎఫ్ హెచ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నాన్నబాల రామకృష్ణ అరోపల్లి నగేష్ల ఆర్టీసీ యాజమాన్యాన్ని కోరారు. ఈ మేరకు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఖమ్మం ఆర్టీసీ ఆర్ఎంఓ కలిసి వినతి పత్రం అందజేశారు. 1/3 రాయితీ పై ప్రయాణ సదుపాయం అమలు చేస్తున్నప్పటికీ జర్నలిస్టులు ఆర్థిక భారంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. జర్నలిస్టుల సమస్యలను దృష్టిలో ఉంచుకొని ఆర్టీసీ యాజమాన్యం జర్నలిస్టులకు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని వారు ఆ వినతిపత్రంలో కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నానబాల రామకృష్ణ , జిల్లా కార్యదర్శి అర్వపల్లి నగేష్ లతోపాటు జిల్లా కోశాధికారి వేములకొండ రమేష్ , అంతోటి శ్రీను, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గంటేల కుమార్, నగర అధ్యక్షులు కప్పల మధు, నగర ప్రధాన కార్యదర్శి ఎలిసెట్టి రామకృష్ణ ,గుజ్జు గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## రోజుకు 100 ఓటర్ల వివరాలను డిజిటలైజేషన్ చెయ్యాలని బిఎల్ఓ లను ఆదేశించిన

### జిల్లా కలెక్టర్ దీపక్ తివారి

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

శుక్రవారం వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఆలంపల్లి, కొత్త గడి వార్డులలో ఎస్ఐఆర్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పర్యటించి జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఏ ఒక్కరూ ఓటు హక్కును కోల్పోకుండా ప్రతి ఇంటి నుండి ఎన్యూమరేషన్ ఫారాలను తీసుకొని డిజిటలైజేషన్ చేయాలని బిఎల్ఓ లకు కలెక్టర్ సూచించారు.శని, ఆదివారాలలో ప్రభుత్వ సెలవు ఉన్నందున తప్పనిసరిగా ఎస్ఐఆర్ ను చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. వార్డులలో విద్యావంతులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధుల సహకారం తీసుకొని ఎస్ఐఆర్ ను వేగవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ తో పాటు అసిస్టెంట్ కలెక్టర్ (ట్రైనీ) సచిన్ బస్వరాజ్ గుట్టూరు, డిఆర్ఓ స్వర్ణలత, తహసిల్దార్ లక్ష్మీనారాయణ, మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి లు ఉన్నారు.





## పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే.

**కమాన్ పూర్ నీలగిరి వార్త జూలై 10.**

కమాన్ పూర్ మండలం పేరపల్లి గ్రామానికి చెందిన ఆకుల సాత్విక్ ను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరామర్శించారు.హైదారాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కమాన్ పూర్ మండలం పెరపెల్లి గ్రామానికి చెందిన ఆకుల కుమార్ కుమారుడు సాత్విక్ ను మరియు మల్హార్ మండలం వల్లెంకుంట గ్రామానికి మెట్టు తిరుపతి భార్య సౌజన్య ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని వైద్యుల మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ కోరారు.



## హైదర్‌నగర్‌లో డ్రైనేజీ సమస్యలపై తక్షణ స్పందన

**కూకట్పల్లి , నీలగిరి వార్త :**

హైదర్‌నగర్ డివిజన్ పరిధిలో సంఘమిత్ర స్కూల్ సమీపంలో నెలకొన్న డ్రైనేజీ సమస్యలను స్థానిక గౌరవ మాజీ కార్పొరేటర్ శ్రీ నార్నే శ్రీనివాసరావు శుక్రవారం అధికారుల బృందంతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రోడ్డుపై డ్రైనేజీ లైన్ కుంగిపోవడం, మురుగు నీరు పొంగిపొర్లడం వంటి సమస్యలపై స్థానిక ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆయన వెంటనే పరిగణలోకి తీసుకున్నారూ స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. సమస్య తీవ్రతను దృష్టిలో ఉంచుకుని అక్కడ తక్షణమే మ్యాన్‌హోల్ ఏర్పాటు చేసి డ్రైనేజీ ఈ సందర్భంగా ఆయన అధికారులను కోరారు. తెలంగాణ రాష్ట్ర పీఏసీ చైర్మన్, స్థానిక శాసనసభ్యులు శ్రీ అరికెపూడి గాంధీ సహకారంతో డివిజన్‌లో ఉన్న ప్రతి సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ నాయకులు, జలమండలి అధికారులు మరియు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## వెదురు మొక్కల పెంపకంపై అవగాహన.

**జయశంకర్ భూపాలపల్లి. నీలగిరి వార్త జూలై 10:**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం మద్దులపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో వెదురు మొక్కల పెంపకంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరైన ంచారు. కోతకు వచ్చిన వెదురు ద్వారా రైతులకు సంవత్సరానికి సుమారు రూ.50 వేల వరకు ఆదాయం వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సరిత, ఉపసర్పంచ్ లచ్చిరెడ్డి, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఐ వి వై (సి బి ఎస్ ఈ) సిద్ధార్థ విద్యాసంస్థల సంయుక్త ఆధ్వర్యంలో

**విద్య నుంచి విజ్ఞానానికి ఏఐ ఎక్స్పో–ఖా× తో కొత్త అధ్యాయం**

**విద్యార్థుల తల్లిదండ్రులు ఆహ్వానం**

**విద్యార్థుల్లో ఆవిష్కరణలు, సృజనాత్మకత పెంపొందించడమే లక్ష్యం**

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ సీతారాంపూర్ లోనిఐ వి వై మరియు సిద్ధార్థ విద్యాసంస్థల ఆధ్వర్యంలో జూలై 11 న విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, సాంకేతిక నైపుణ్యాలు, పరిశోధనా ఆసక్తిని పెంపొందించే లక్ష్యంతో ఈ ఎక్స్పోలో రోబోటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఆటోమేషన్, సైబర్ సెక్యూరిటీ,స్మార్ట్ టెక్నాలజీలకు సంబంధించిన వినూత్న ప్రాజెక్టులు, ప్రత్యక్ష ప్రదర్శనలు, విద్యార్థుల ఆవిష్కరణలు సందర్శకులను ఆకట్టుకోనున్నాయి.

ఐవివై విద్యాసంస్థల చైర్మన్ పసుల మహేష్ కో చైర్మెన్ దాసరి శ్రీ పాల్ రెడ్డి మాట్లాడుతూ, “భవిష్యత్ ప్రపంచానికి అవసరమైన నైపుణ్యాలను విద్యార్థులు చిన్న వయస్సు నుంచే అలవర్చుకోవాలి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్ వంటి ఆధునిక సాంకేతిక రంగాల్లో విద్యార్థులను ప్రోత్సహించేందుకే ఈ ఎక్స్పోను నిర్వహిస్తున్నాం” “పుస్తకాల పరిజ్ఞానంతో పాటు ప్రయోగాత్మక విద్య కూడా అవసరం. ఈ ఎక్స్పో విద్యార్థుల్లో పరిశోధనా దృక్పథాన్ని, సృజనాత్మకతను, సమస్య పరిష్కార సామర్థ్యాన్ని పెంపొందిస్తుంది” అని వారు పేర్కొన్నారు.విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఈ ఎక్స్పోకు హాజరై విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించాలని నిర్వాహకులు కోరారు.

ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం , సృజనాత్మకత సమస్య పరిష్కార నైపుణ్యాలు , సాంకేతిక అవగాహన మరింత పెంపొందుతాయని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు .





# రైతుల ఆవేదన.

**ప్రభుత్వ అధికారులకు వినతి**

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ రామడుగు మండలం వన్నారం గ్రామానికి చెందిన రైతు వరాల నారాయణ తన వ్యవసాయ భూమిలో నుంచి విద్యుత్ లైన్ తీసుకెళ్లేందుకు చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకోవాలని కోరుతూ పోలీసు కమిషనర్‌తో పాటు ఎన్‌పీడీసీఎల్ అధికారులకు వినతిపత్రాలు సమర్పించారు. మీడియాను ఆశ్రయించిన రైతులు రైతు తెలిపిన వివరాల ప్రకారం.. 2023లో గాజుల శ్రీనివాస్ తన పొలానికి వెళ్లేందుకు తమ భూమి మీదుగా దారి కావాలని కోరగా, పరస్పర అంగీకారంతో చర్చలు జరిగాయని పేర్కొన్నారు. అయితే 2025లో తమకు ఇక దారి అవసరం లేదని, మరో మార్గం ఏర్పాటు చేసుకున్నామని చెప్పడంతో ఆ వివాదం ముగిసిందన్నారు.అయితే ప్రస్తుతం అదే వ్యక్తి తమ వ్యవసాయ భూమి మధ్య నుంచి తన పొలానికి విద్యుత్ సరఫరా కోసం సుమారు 10 విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని ఎన్‌పీడీసీఎల్‌కు దరఖాస్తు చేసుకున్నారని ఆరోపించారు. పొలం మధ్యలో స్తంభాలు ఏర్పాటు చేస్తే సాగు పనులకు తీవ్ర ఆటంకం కలుగుతుందని, ట్రాక్టర్లు, హార్వెస్టర్‌లు తిరగడానికి ఇబ్బందులు ఏర్పడటమే కాకుండా విద్యుత్ తీగల వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయంపై ఏఈ, డీఈ, ఎస్‌ఈ, సీఎండీ స్థాయి అధికారులకు అభ్యంతరం తెలియజేసినా పరిష్కారం లభించలేదని పేర్కొన్నారు. అంతేకా కుండా, గాజుల శ్రీనివాస్ తమపై బెదిరింపులకు పాల్పడుతున్నారని, అవసరమైతే చంపైనా పోల్స్ వేస్తానని హెచ్చరించాడని ఆరోపించారు. స్థానిక పోలీసుల ద్వారా కూడా పోల్స్ ఏర్పాటును అడ్డుకోవద్దని హెచ్చరించారని వినతిపత్రంలో పేర్కొన్నారు. తాము భూమిని నమ్ముకుని జీవించే రైతులమని, తమ వ్యవసాయ భూమిని కాపాడాలని, తమ భూమిలో నుంచి విద్యుత్ లైన్ వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని పోలీసు కమిషనర్‌తో పాటు ఎన్‌పీడీసీఎల్ అధికారులను రైతు వరాల నారాయణ కోరారు.


తేదీ 27-03-2025





# రాష్ట్ర స్థాయి స్పోర్ట్స్ మీట్, జోనల్ స్థాయి డ్యూటీ మీట్‌లో జిల్లా పోలీసుల ఉత్తమ ప్రతిభ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

క్రీడాకారులను,పోలీస్ అధికారులను , సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే మల్కాజిగిరి కమిషనరేట్ వేదికగా జులై 07 నుండి 09 తేదీ వరకు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర 5 వ పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో జిల్లా పోలీసు క్రీడాకారులు విశేష ప్రతిభ కనబరిచి మొత్తం 03 పతకాలు ( యోగ లో రిజర్వ్ కానిస్టేబుల్ దేవారాజ్ గోల్డ్ మెడల్, అర్మ్ రెజిలింగ్ ఆర్.ఎస్.ఐ శ్రీనివాస్ బ్రాంజ్ మెడల్, పవార్ లిఫ్టింగ్ లో ఆర్మ్డ్ కానిస్టేబుల్ సంతోష్ సిల్వర్) సాధించడం పట్ల జిల్లా ఎస్పీ సంతోషం వ్యక్తం చేశారు. అదేవిధంగా కరీంనగర్ వేదిక జరిగిన జోనల్ స్థాయి డ్యూటీ మీట్ లో వివిధ క్యాటగిరీలలో ప్రతిభ కనబర్చిన పోలీస్ అధికారులు, సిబ్బందిని ( సిరిసిల్ల రూరల్ సి.ఐ నాగేశ్వరరావు, బోయినపల్లి ఎస్.ఐ రమాకాంత్, వీర్నపల్లి ఎస్.ఐ లక్ష్మణ్, వేములవాడ రూరల్ కానిస్టేబుల్ రాజశేఖర్,ఏ ఆర్ కానిస్టేబుళ్ళు హరీష్, కిరణ్ లను అభినందించారు. ఈసందర్భంగా ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో విజేతలకు పతకాలు అందజేసి అధికారులను,సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. క్రీడలు మానసిక దృఢత్వాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని జిల్లా ఎస్పీ తెలిపారు.గెలుపోటములు సహజమని,విజేతలు జాతీయ స్థాయిలో మెరుగైన ప్రదర్శన ఇవ్వడానికి కృషి చేయాలన్నారు.ఓటమి చెందిన వారు నిరాశ చెందకుండా తమలోపాలను సరిదిద్దుకొని ముందుకు సాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సి.ఐ సిరిసిల్ల రూరల్ నాగేశ్వరరావు, ఆర్ఐ అడ్మిన్ సురేష్, ఎస్ఐ లు సిబ్బంది పాల్గొన్నారు.



# అనుపురం క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలి: అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం అనుపురం సమీపంలో గురువారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాద క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. శుక్రవారం ఉదయం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, వేములవాడ లోని ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను అదనపు కలెక్టర్ పరామర్శించారు. క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితులను, వారికి అందిస్తున్న చికిత్స గురించి అదనపు కలెక్టర్ సంబంధిత వైద్యులను అడిగి తెలుసుకున్నారు. వారికి మెరుగైన వైద్యంతో పాటు మందులు, భోజనం క్రమం తప్పకుండా అందించాలని, వారి పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. బాధితులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని వైద్యులు, సిబ్బందిని అదనపు కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో జిలా వైద్యాధికారి ఏంజెలినా అల్ఫ్రెడ్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి పర్యవేక్షకులు ప్రవీణ్, తహసీల్దార్ జయంత్, వైద్యులు, తదితరులు ఉన్నారు.



# వేములవాడకు బదిలీపై వచ్చిన డీఈఓ ప్రతాప నవీన్‌కు సన్మానం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నుండి వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (డీఈఓ)గా బదిలీపై వచ్చిన ప్రతాప నవీన్‌ను గూ మేజర్ టెంపుల్ ఎంప్లాయీస్ కమిటీ కో–చైర్మన్ ఉపాధ్యాయుల చంద్రశేఖర్ ఏఈఓ శ్రవణ్ సుపేరెండేంట్ లు శివ సాయి విజయ్ తదితరులు ఈరోజు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా డీఈఓ ప్రతాప్ నవీన్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వేములవాడ దేవస్థానం అభివృద్ధికి ఆయన సేవలు విశేషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల ప్రతినిధులు మరియు పలువురు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



# యూనిఫామ్ పేరుతో దోపిడీ చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలు

**ఆన్లైన్ లో బుకింగ్ అంటు తలిదండ్రులను వేదిస్తున్న పాఠశాలలు బిఆర్ఎస్వి**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ఎంఈఓ చర్యలు తీసుకోవాలి

వేములవాడ నియోజకవర్గ బిఆర్ఎస్వి నాయకులు పోతు అనిల్ కుమార్

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గ బిఆర్ఎస్వి నాయకులు పోతు అనిల్ కుమార్ మాట్లాడుతూ వేములవాడ పట్టణంలోని కోరుట్ల బస్టాండ్ లో వున్న కొన్ని ప్రైవేట్ పాఠశాలలు యూనిఫామ్ ల పేరుతో తరచు ఇబ్బందులకు గురిచేస్తున్నారుని విద్యార్థుల తల్లిదండ్రులు మాకు ఫోన్ ద్వారా చెప్పడం జరిగిందని కొత్త కొత్త పద్ధతులతో విద్యార్థుల తల్లిదండ్రులను దోచుకుంటున్నరని ఇప్పటికే అధిక ఫీజులతో ఇబ్బంది పెట్టుతు ప్రస్తుతం యూనిఫామ్ మారిందిని మీరు వెంటనే ఆన్లైన్లో బుక్ చేస్కోవాలిని తల్లిదండ్రులను వేదిస్తున్న పాఠశాలలు మీ ప్రవర్తన మార్చుకోవాలిని వేధింపులు ఆపకపోతే మీ పాఠశాలపై కలెక్టర్ గారి దృష్టికి తీసుకువెళ్తామని అడ్డగోలు ఫిజులతో బుక్స్ పేరుతో యూనిఫామ్ పేరుతో వేదిస్తే బిఆర్ఎస్వి నాయకులు ధర్నాలు చేపట్టుతామని హెచ్చరించారు



# వేములవాడ ట్రాన్స్‌ఫార్మర్ రిపేరింగ్ సెంటర్‌ను తనిఖీ చేసిన సూపరింటెండింగ్ ఇంజనీర్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని ట్రాన్స్‌ఫార్మర్ రిపేరింగ్ సెంటర్‌ను సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ టి. వేణుమాధవ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మరమ్మతుల ప్రక్రియ, అందుబాటులో ఉన్న నిల్వలు, పనుల పురోగతిని పరిశీలించి అధికారులకు అవసరమైన సూచనలు చేశారు.విద్యుత్ వినియోగదారులకు రైతులకు నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించేందుకు లిఫెయిలైన డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ల ను నిర్దేశిత గడువులోపు తప్పనిసరిగా మార్చాలనిలి సంబంధిత అధికారులను ఆదేశించారు. ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతులు వేగవంతంగా పూర్తి చేసి, ఫీల్డ్‌కు సకాలంలో పంపిణీ చేయాలని సూచించారు.ఈ తనిఖీలో డివిజనల్ ఇంజనీర్, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్లు, సంబంధిత ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



# అతివేగంగా, నిర్లక్ష్యంగా బస్సు నడిపి ముగ్గురి మృతికి, పలువురికి తీవ్ర గాయాలకు కారణమైన ఆర్టీసీ బస్సు డ్రైవర్ అరెస్ట్ రిమాండ్‌కు తరలింపు

వేములవాడ డీఎస్పీ శ్రీనివాస్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీసు పరిధిలోని వేములవాడ మండలం అనుపురం గ్రామ శివారులో 09-07-2026న జరిగిన ఘోర రోడ్డు ప్రమాదానికి సంబంధించి ఆర్టీసీ బస్సు డ్రైవర్‌ను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించడం జరిగింది.విచారణలో తెలిసిన వివరాల ప్రకారం, మహారాష్ట్ర రాష్ట్రం, చంద్రపూర్ జిల్లా, చెందిన కొంత మంది వ్యవసాయ వలస కూలీలను కొదురుపాక గ్రామానికి చెందిన గంగాధర్ అనిల్ తన టాటా ఆటో ట్రాలీ (నం. ఖా 01 శ 9735)లో వరి నాటు పనుల నిమిత్తం తంగళ్లపల్లి మండలం లక్ష్మీపూర్ గ్రామానికి తీసుకెళ్లి, సాయంత్రం తిరిగి కొదురుపాక గ్రామానికి తీసుకువస్తుండగా అనుపురం గ్రామ శివారులో వెనుక నుంచి వచ్చిన ఆర్టీసీ బస్సు (నం. ఖా23 ు4700)ను డ్రైవర్ మాలోత్ నరాన్, తండ్రి పుల్యా, నివాసం: నిమ్మపల్లి గ్రామం అతివేగంగా, నిర్లక్ష్యంగా నడిపి ఆటో ట్రాలీని బలంగా ఢీకొట్టాడు.ఈ ప్రమాదంలో ఆటో ట్రాలీ బోల్తా పడటంతో మహారాష్ట్ర రాష్ట్రం, చంద్రపూర్ జిల్లాకు చెందిన అతుల్ వాసుదేవ్ సోనులే (35), తలకు తీవ్ర గాయాలు కావడంతో సంఘటనా స్థలంలోనే మృతి చెందాడు. అదేవిధంగా ట్రాలీలో ప్రయాణిస్తున్న ఇద్దరు మహిళలు రంజు(48), అర్చన (37) లు వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ చనిపోయినారు. మిగతా కూలీలు, ఆటో డ్రైవర్ గంగాధర్ అనిల్ లను 108 అంబులెన్సుల ద్వారా సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రి మరియు వేములవాడ ఆసుపత్రులకు తరలించి చికిత్స అందించారు.బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు, ప్రమాదానికి కారణమైన ఆర్టీసీ బస్సు డ్రైవర్ మాలోత్ నరాన్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.జిల్లా ప్రజలు వాహనాలను నిర్ణీత వేగంతో, ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ జాగ్రత్తగా నడపాలని, నిర్లక్ష్యపు డ్రైవింగ్ వల్ల అమాయకుల ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని పోలీసులు సూచించారు.




# నాకు న్యాయం చేసేదెప్పుడు..

ఆర్డీవో ఆఫీసు ముందు రైతు నిరసన

భూమి రిజిస్ట్రేషన్ విషయంలో అధికారుల నిర్లక్ష్యంలి

కలెక్టర్ ఆదేశాలను పట్టించుకోని అధికారులు

ప్రజావాణిలో ఫిర్యాదు చేసినా పరిష్కారం శూన్యం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

అధికారుల నిర్లక్ష్యంతో పీకల్లోతు కష్టాల్లో మల్కపేట రైతు

జిల్లా కలెక్టర్ జారీ చేసిన ఆదేశాలను సైతం బేఖాతరు చేస్తూ రెవెన్యూ అధికారులు వ్యవహరిస్తున్న తీరుపై మల్కపేట గ్రామానికి చెందిన ఒగ్గు రాజేశం తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. వేములవాడ ఆర్డీవో కార్యాలయం ఎదుట శుక్రవారం ఆయన బైఠాయించి తన ఆవేదనను తెలియజేశారు. తన భూమి రిజిస్ట్రేషన్ ప్రక్రియ నెలల తరబడి పెండింగ్‌లో ఉన్నా, అధికారులు పట్టించుకోకపోవడంతో విధి లేని పరిస్థితుల్లో నిరసన బాట పట్టానని ఆయన వాపోయారు. సర్వే నంబర్ 245లో ఉన్న తన 1.10 గుంటల భూమి రిజిస్ట్రేషన్ కోసం గత కొన్ని నెలలుగా ఆఫీసు చుట్టూ తిరుగుతున్నా, సిబ్బంది కనీసం స్పష్టమైన సమాధానం కూడా ఇవ్వడం లేదని ఆయన కన్నీటి పర్యంతమయ్యారు.ప్రజావాణి ఆదేశాలు గాలికి.. యంత్రాంగంపై సర్వత్రా విమర్శలు సమస్య పరిష్కారం కోసం బాధితుడు జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో అధికారులకు మొరపెట్టుకున్నారు. దరఖాస్తును పరిశీలించిన జిల్లా కలెక్టర్, వెంటనే సమస్యను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అయితే, ఉన్నతాధికారుల ఆదేశాలు జారీ అయి రోజులు గడుస్తున్నా, క్షేత్రస్థాయిలో అధికారులు మొండిగా వ్యవహరిస్తూ ఫైలును ముందుకు కదిలించడం లేదని బాధితుడు ఆరోపించారు. ప్రజావాణిలో ఇచ్చిన ఆదేశాలే అమలు కాకపోవడంపై స్థానికులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. కలెక్టర్ ఆదేశాలకే విలువ లేని చోట, సామాన్యుల పరిస్థితి ఏంటని స్థానికులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సిబ్బందిపై చర్యలు తీసుకుని బాధితుడికి న్యాయం చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



# పేదలకు గొప్ప వరం సీఎం సహాయ నిధి

జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నాగరాజ్ గౌడ్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

పేదలకు గొప్ప వరం సీఎం సహాయ నిధి అని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ అన్నారు. శుక్రవారం రోజున మండలంలోని మాందాపూర్ గ్రామానికి చెందిన పెద్దమ్మల అశోక్ కొద్ది రోజుల క్రితం రోడ్డు ప్రమాదానికి గురి కాగా వైద్య ఖర్చుల నిమిత్తం ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ సహకారంతో సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా మంజూరైన చెక్కును జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్,గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులతో కలిసి 52,000 రూపాయల చెక్కును ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ఆదేశాల మేరకు బాధితుని ఇంటికి వెళ్ళి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల విషయంలో నేరుగా బాదితులకు ఇంటివద్దనే చెక్ అందించాలని నూతన ఒరవడికి షబ్బీర్ అలీ శ్రీకారం చుట్టారని ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న మాకు సీఎం సహాయ నిధి చెక్కు గొప్ప వరమని మా ఇంటికే వచ్చి చెక్ అందించడం పట్ల సీఎం రేవంత్ రెడ్డికి,ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీకి,కాంగ్రెస్ నాయకులకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రోడ్డ రాజు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెద్ద రాజిరెడ్డి, చింతకుంట రాజు రెడ్డి, రంగు శ్రీనివాస్, చింతర్ల రాజిరెడ్డి,బొంద శివ, శ్యామ్ లాల్ , వడ్ల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి పట్టణ కేంద్రంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారిని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి, వేద మంత్రోచ్చారణల మధ్య ఆశీర్వచనం అందజేశారు.ఈ సందర్భంగా గడ్డం చంద్రశేఖర్ రెడ్డి అమ్మవారి ఆశీస్సులతో కామారెడ్డి నియోజకవర్గ ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఉండాలని, రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని ప్రార్థించారు. ప్రజాసేవే తన లక్ష్యమని, ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పంపరి లక్ష్మణ్, జూలూరి సుధాకర్, సబ్బాని హరికృష్ణ,రంగ రమేష్ గౌడ్, మామిళ్ళ రమేష్,మెహర్ బాబా గౌడ్, రాహుల్, ఉన్నారు.



# పిఆర్సి నీ వెంటనే ప్రకటించాలి

టి పి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు చింతల లింగం డిమాండ్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లా గర్గుల్ ఉన్నంత పాఠశాలలో నిర్వహించిన మూడు రోజుల హిందీ భాష శిక్షణ కేంద్రంలో భోజన విరమణ సమయంలో హిందీ భాషా పండితులందరూ నిరసన తెలిపారు.పిఆర్సిని వెంటనే ప్రకటించాలని, హెల్త్ కార్డులు తొందరగా ఇవ్వాలని, సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ ప్రవేశపెట్టాలని, 2003 డిఎస్సి అభ్యర్థులకు వెంటనే పాత పెన్షన్ అమలు చేయాలని, 317 ఉపాధ్యాయులకు తమ సొంత జిల్లాకి వెళ్లేలా మార్గదర్శకాలు విడుదల చేయాలని టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు చింతల లింగం డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా టి పి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు చింతల లింగం మాట్లాడుతూ హిందీ భాష టెట్ విషయంలో సంబంధం లేని సబ్జెక్టు సోషల్ వల్ల హిందీ భాషా పండితులు క్వాలిఫై కాలేకపోతున్నారని సంబంధంలేని సోషల్ ఉండడం భాషా పండితులకు తీరని సమస్యగా మారిందని ప్రభుత్వం వెంటనే ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ పరీక్ష నుంచి మినహాయింపు ఇవ్వాలని వారు కోరారు.అలాగే పాఠశాలలను ఎత్తివేస్తున్నామంటూ ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలు ఉపాధ్యాయులు విద్యారంగంలో ఆందోళన కలిగిస్తున్నదని ఇలాంటి ఆలోచనలను ప్రభుత్వం మానుకోవాలని తెలిపారు. పి ఆర్ సి ని వెంటనే ప్రకటించాలని టి పి టి ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు చింతల లింగం, సదాశివనగర్ మండలం అధ్యక్షులు మహమ్మద్ ఇలియాస్, ప్రధాన కార్యదర్శి రమేష్ కుమార్, గాంధారి మండల అధ్యక్షులు జ్ఞానేశ్వర్, రాష్ట్రీయ పండిత పరిషత్ కామారెడ్డి జిల్లా బాధ్యులు వంశీధర్, హిందీ ఫోరం జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు ఇంద్ర శేఖర్. సహింద్రనాథ్ మరియు ఏడు మండలాల హిందీ భాషాపండితులు పాల్గొన్నారు.



# డ్రంక్ అండ్ డ్రైవ్‌పై జిల్లా వ్యాప్తంగా కఠిన చర్యలు

మద్యం సేవించి వాహనాలు నడిపిన 51 మందికి కోర్టు శిక్షలు

62,000 జరిమానా -- 13 మందికి ఒక రోజు జైలు శిక్ష

జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

ప్రజల ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకుని కామారెడ్డి జిల్లా పోలీసు శాఖ జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో మద్యం సేవించి వాహనాలు నడిపిన 51 మందిని గుర్తించి, వారిని సంబంధిత న్యాయస్థానంలో హాజరుపరచగా, న్యాయస్థానం మొత్తం 62,000 జరిమానా విధించడంతో పాటు 13 మందికి ఒక రోజు జైలు శిక్ష విధించింది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనం నడపడం అనేది కేవలం చట్ట ఉల్లంఘనే కాకుండా, అమూల్యమైన ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టే అత్యంత నిర్లక్ష్యమైన చర్య అని తెలిపారు. ఇలాంటి చర్యల వల్ల ప్రతి సంవత్సరం అనేక మంది ప్రాణాలు కోల్పోతుండగా, అనేక కుటుంబాలు తీవ్ర విషాదంలో మునిగిపోతున్నాయని పేర్కొన్నారు.అలాగే, “మద్యం సేవించి వాహనం నడపడం వల్ల మీ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలు కూడా ప్రమాదంలో పడే అవకాశం ఉంది. క్షణిక నిర్లక్ష్యం జీవితాంతం బాధను మిగిల్చే ప్రమాదం ఉంది. మీ కుటుంబ సభ్యుల కోసం... మీ ప్రాణాల కోసం... మద్యం సేవించి వాహనం నడపవద్దు. రోడ్డు భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ సురక్షితంగా ప్రయాణించండి” అని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించడం, ప్రజల ప్రాణాలను కాపాడడం లక్ష్యంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా పోలీసు శాఖ హెచ్చరించింది.”మద్యం సేవించి వాహనం నడపొద్దు... సురక్షితంగా ఇంటికి చేరండి.” అని పేర్కొన్నారు.







# జవహర్ నవోదయ ప్రవేశ పరీక్షకు ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానం

నవంబర్ 28న పరీక్ష - జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

జవహర్ నవోదయ విద్యాలయ సమితి ఆధ్వర్యంలో 2027-28 విద్యా సంవత్సరానికి 6వ తరగతి ప్రవేశాల కోసం జవహర్ నవోదయ విద్యాలయ సెలక్షన్ టెస్ట్ - JNVST 2027 నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఒక ప్రకటనలో తెలిపారు.కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ మరియు ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో ప్రస్తుతం 5వ తరగతి చదువుతున్న అర్హులైన విద్యార్థులు ఈ ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఆన్‌లైన్ దరఖాస్తుల సమర్పణకు జూలై 31, 2026 చివరి తేదీ అని స్పష్టం చేశారు. అభ్యర్థులు https://navodaya.gov.in లేదా http://cbseitms.rcil.gov.in/nvs/ వెబ్‌సైట్ల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్ష నవంబర్ 28, 2026 న జిల్లాలో నిర్ణయించిన పరీక్షా కేంద్రాల్లో నిర్వహించబడుతుందని తెలిపారు.

జిల్లాలో అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అధిక సంఖ్యలో దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ కోరారు. అలాగే విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు ప్రవేశాలపై విస్తృత ప్రచారం నిర్వహించి అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

